


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

గురువారం 11-12-2025 పేజీలు : 16


# నేడే పోలింగ్



- ఆది ఇలాకా లో గెలిచేదేవరో....? 6 పేజీలో...
- రుద్రంగి వైపే నియోజకవర్గ చూపు....
- గెలుపే ధ్యేయంగా సర్వశక్తులు ఒడ్డున ప్రధాన పార్టీలు....
- ఓటుకు వెయ్యి నుంచి రెండువేల మధ్య పంపిణీ...
- మహిళా ఓటర్లకు నగదు తో పాటు చీరలు అందజేత...
- ఎన్నికలు సజావుగా జరగాలి - ఎన్నికల అధికారి..

స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో

# అభ్యర్థుల రాజనీతి..!

- ప్రజలను మభ్యపెట్టేల ఆశ గాళాలు..!
- ధనం, మందు, విందు, చందు, హామీలు, బహుమానం .!



మహాదేవపూర్ డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం స్థానిక గ్రామాల్లోని సర్పంచ్ వార్డ్ మెంబర్ ఎన్నికల హడావిడి మొదలైంది.

10 పేజీలో...

# భవిష్యత్ తరాలకు బాటలు వేసే ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి



- విద్య వైద్యం ఉపాధి అవకాశాలపై దూరదృష్టితో రేవంత్ రెడ్డికి విజన్ ఉంది..
- సిపిఐ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి..

9 పేజీలో...

హైదరాబాద్లో ఉన్న అగ్రస్థాయి

# స్టార్ట్-అప్స్‌లో గూగుల్ ఒకటి

హైదరాబాద్, డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర) : T-Hubలో Google for starts up హబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, భవేశ్ మిశ్రా, గూగుల్ ఇండియా కంట్రీ మేనేజర్ ప్రీతీ లోబనా, ఉన్నతాధికారులు.

T-Hubలో Google for starts up హబ్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, మంత్రి శ్రీధర్ బాబు. టీ హబ్ లో గూగుల్ స్టార్టప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,

హైదరాబాద్లో ఉన్న అగ్రస్థాయి స్టార్ట్-అప్స్ లో గూగుల్ ఒకటి.

మీరు యువకులు, శక్తివంతులు.. సాధారణంగా మీరు మీ కలలను సాకారం చేసుకోవాలనుకుంటారు.

ఈ సందర్భంగా మీకు స్ఫూర్తిని కలిగించే ఒక విషయం చెబుతా..

ఉన్నత ఆశయాలతో 1998లో ఇద్దరు స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ మిత్రులు కలిసి కాలిఫోర్నియాలో ఒక గారేజీలో ఓ స్టార్ట్-అప్ ను ప్రారంభించారు.

11 పేజీలో...




అదే నేటి ప్రఖ్యాత గూగుల్ కంపెనీగా అవతరించింది.

తెలంగాణ భవిష్యత్ అభివృద్ధిని ఆకాంక్షించి ప్రపంచానికి తెలంగాణ బ్రాండ్ ను పరిచయం చేయాలని గత రెండు రోజులు, మనం తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్ను నిర్వహించాం.

జాతీయ అంతర్జాతీయ కార్పోరేట్ల సమక్షంలో తెలంగాణ భవిష్యత్ కోసం మన విజన్ను ఆవిష్కరించాం.

విద్యార్థుల అభిప్రాయాలు, సూచనల కోసం

# ప్రత్యేక క్యూఆర్ కోడ్ విడుదల




హైదరాబాద్, డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర) : ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ సలహాదారులు కె, కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, జి. చిన్నారెడ్డి, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ప్రొఫెసర్ కోదండరామ్, ఉస్మానియా వీసీ కుమార్, ప్రొఫెసర్ కాశీం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీసీ కమిషన్, ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యులు, ఉన్నతాధికారులు, విద్యార్థులు. ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించిన ప్రతిపాదిత మాస్టర్ ప్లాన్, డిజైన్స్ పై విద్యార్థుల అభిప్రాయాలు, సూచనల కోసం ప్రత్యేక క్యూఆర్ కోడ్‌ను ముఖ్యమంత్రి బుధవారం విడుదల చేశారు. విద్యార్థుల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా తుది మాస్టర్ ప్లాన్, డిజైన్లను ఖరారు చేయనున్న యూనివర్సిటీ. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ సమయంలో స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా వినిపించిన గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని కొనియాడారు.

11 పేజీలో...

# ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు అనుమతి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ



4 పేజీలో...

# ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి లో ముందు ఉంచుతా...!



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్10(విజన్ ఆంధ్ర)బీ తనను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి లో ముందు ఉంచుతామని బసిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి పోలే లత అంజిబాబు అన్నారు.బుధవారం గ్రామం లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తూ మాట్లాడారు. గ్రామంలో ప్రతి ఆడబిడ్డ పెళ్ళికి గ్రామ కళ్యాణలక్షి పథకం పేరిట 5016 లు,ప్యూరీ ఫైడ్ వాటర్ ప్లాంట్ఏర్పాటు చేసి సురక్షిత మంచి నీటిని అందించడం, గ్రామంలో ప్రతి స్థంబానికి సోలార్ విద్యుత్ లైట్ ఏర్పాటు చేయండం,మన గ్రామంలో సిసి -కెమరాల ఏర్పాటు చేస్తామని తెలిపారు

.ప్రతినెల గ్రామసభ నిర్వహించి సమస్యలను పరిష్కరించడం, ప్రతి 6 నెలలకు ఒకసారి ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించి, ఉచితంగా మందుల పంపిణి రైతులకు ప్రతి 6 నెలలకు ఒక సారి వ్యవసాయ అధికారులతో పంటలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తా మని తెలిపారు. రేగళ్ళ స్టేజ్ నుండి సిరసనగండ్ల స్టేజ్ వరకు ఇరువైపుల చెట్లను తొలగించి బాటను వేడెల్పు చేస్తామని చెప్పారు.

గ్రామంలో అసంపూర్తిగ ఉన్న సిసి. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఐడి కార్డులు, షూ, టై పంపిణీ చేయడం,నవోదయా మరియు గురుకుల పరీక్షలకు ఉచితంగా మెటీరియల్ అందించడం,

అంగన్వాడి స్కూల్ నూతన భవనము నిర్మాణముకు కృషిచేయడం గ్రామంలో ఉన్నక్రీడాకారులకు కబడ్డీ, క్రికెట్ కిట్టు మరియు ప్రోత్సాహం అదించడం, మన గ్రామంలో ఉన్న భజన భక్తులకు భజన సామగ్రి అందిస్తామని తెలిపారు. అకస్మాత్తుగా లేదా ప్రమాదవశాత్తు ఎవరైన చనిపోతే వారి కుటుంబానికి గ్రామ చేయుత పథకం క్రింద 5016 లు,మరియు 50 కిలోల బియ్యం ఉచితంగా అందిస్తా మని ఈ నెల14న జరిగే వర్పంచ్ ఎన్నికల్లో అమూల్యమైన ఓటును బ్యాటు గుర్తుకి వేసి ఆశీర్వదించాలని కోరారు.

# ఊరు కోసం సేవ చేయడానికి వస్తున్న చింత వినీల ప్రదీప్...

**సర్పంచ్ అభ్యర్థిగా ప్రజాసేవకై ముందుకొచ్చిన చింత వినిల ప్రదీప్**

**అడుగు అడుగున జన నీరాజనం అందుకుంటున్న చింత వినిల ప్రదీప్**

**ఉంగరం గుర్తుతో జనం ప్రభంజనం సృష్టిస్తూ ప్రచారంలో ముందుకు**

**కమ్మర్పల్లిలో ఉంగరం గుర్తుకే విశేష స్పందన.. గెలుపు దిశగా అడుగులు**

ఆర్మూర్ డివిజన్ (విజన్ ఆంధ్ర) డిసెంబర్ 10 : కమ్మర్పల్లి మండల కేంద్రంలో తన కోసం ఆలోచించే వాడు మనిషి, జనం కోసం ఆలోచించే తత్వం ఉన్న వ్యక్తి చక్రవర్తి అయ్యాడు, అదే స్ఫూర్తితో సర్పంచ్ గా పోటీ చేస్తూ ఉంగరం గుర్తు ప్రచారం నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న చింత వినిల ప్రదీప్

ప్రజల అవసరాలను సమస్యలను రైతుల ఇబ్బందులను గుర్తించి తత్వమున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అడిగొప్పుల వినిల చింత



ప్రదీప్ ఎలాగైనా ఈసారి గెలిపించుకోవాలని ఓటర్లు డిసైడ్ అయినట్టు విశ్వసనీయ సమాచారం, జరగబోయే ఎన్నికల్లో కమ్మర్పల్లి సర్పంచిగా విజయ దంక మోగించడం ఖాయమని జనం చెప్పుకుంటున్నారు, తొలి ప్రసంగంలోనే కమ్మర్పల్లి గ్రామంలోని ప్రజలను ఆకట్టుకున్న అడిగొప్పుల వినిలా చింత ప్రదీప్ కమ్మర్పల్లి సర్పంచ్ గా గెలిచి యువ నాయకురాలుగా చరిత్ర సృష్టించడం ఖాయం అంటున్నారు, కమ్మర్పల్లి ప్రజలు కమ్మర్పల్లి గ్రామం ఉంగరం గుర్తుకు విశేష స్పందన లభిస్తుంది......

# విద్య దానం మహా దానం

**నిరుపేద విద్యార్థినికి 5000రూ అర్ధిక సహాయం**

**తిలక్నగర్ అంబేద్కర్ అసోసియేషన్ సాధన కమిటీ సభ్యులు**

హుజూర్ నగర్ డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర) హుజూర్నగర్ పట్టణం తిలక్నగర్ అంబేద్కర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు కోలపూడి యోహాన్ ఆధ్వర్యంలో బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్న పేద విద్యార్థినికి చదువుల నిమిత్తం 5000,రూపాయలు విద్యార్థిని తల్లి కుడితెట్టి కమల గారికి అందించడం జరిగింది, అధ్యక్షులు కోల్లపూడి యోహాన్ మాట్లాడుతూ అన్ని దానాలోకల్లా విద్యా దానం చాలా గొప్పదని, చదువు ఉంటేనే ప్రతి వ్యక్తి మేధావిగా ఎదుగుతారని, సమాజంలో పేద కుటుంబంలో ఉన్న నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ప్రతి ఒక్కరు కూడా చేతనైన సహాయం చేసి వారు చదువుకునేలా ప్రోత్సహించాలని ,ఒక్క చదివే సమాజానికి వెలుగునిస్తుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చదువుతోనే దేశం గర్వించే విధంగా మేధావి అయ్యాడని ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ చేతనైన సహాయం సమాజంలో చేయాలనే మాట్లాడారు.

ఇట్టి కార్యక్రమంలో

మాల మహానాడు రాష్ట్ర నాయకులు కోలపుడి దయాకర్, సీఎస్ఐ చర్చి పాస్టర్ సర్జన్, అంగన్వాడి టీచర్ రేణుక, తిలక్నగర్ పెద్ద మాలలు, కుడీతొట్టి ఇర్మియ, కోల్లపూడి ఏసురత్నం, మామిడి ఇమ్మానుయేలు, కమిటీ సభ్యులు కోలపుడి దేవిడ్, మాద ఏసు, మామిడి వసంత్, కోలపుడి కాంతయ్య, జాన్ వెస్లీ, దగ్గుపాటి సతీష్, వనపట్ల బాలస్వామి, కోల్లపూడి



సాగర్, శివనేని అబ్రహం, కుడితిట్టి సుధీర్, మామిడి ఇశ్రాయేలు, మామిడి కోటేశ్వరరావు, చింతమల్ల ప్రసాద్, కోలపూడి సతీష్, కుడితొట్టి మధు, కోల్లపూడి దినేష్, భారతం జయరాజ్, మామిడి నవీన్, కోలపూడి రాజశేఖర్, కుడుతొట్టి ఏసు, మామిడి సామెల్, తిరుపతిరావు, మామిడి దేవిడ్, గోలి రాజు, విక్రమ్, నిఖిల్, సన్నీ, పేతురు, అశోక్, ఇసాక్, సైదులు, సుధాకర్, సందీప్, కోలపుడి పద్మ, రాగి విజయ రాణి, మామిడి నేలమ్మ, కోల్లపూడి జ్ఞానమ్మ, కోలపూడి బాయమ్మ, మామిడి కాంతమ్మ, కోలపుడి మరియమ్మ, కుడితొట్టి భాగ్యమ్మ, సాధనాల నిర్మల, మాద రాణి, దగ్గుపాటి జ్యోతి, కోల్లపూడి సౌజన్య, కోల్లపూడి సుజాత, కోలపూడి శ్రీవిద్య, కుడితిట్టి కమల, నూకతొట్టి సుజయ్ కుమారి, కోలపూడి శ్రీలత, వినోద, శిరోమణి, మాణిక్యమ్మ, విజయ్ కుమారి, కాంతమ్మ, మేరమ్మ, పుష్ప, మేరమ్మ, సుగుణ, రత్తమ్మ, మేరీ, సుజాత, సరోజనమ్మ, మంగమ్మ, అంతటి నరసమ్మ, పాల్గొన్నారు.

**ఎక్లాస్ పూరం గ్రామంలో జోరుగా సాగుతున్న ఎన్నికల ప్రచారం**

**పుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్న నరసింహులు**

అలంపూర్ డిసెంబర్ 10(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఎక్లాస్ పూరం గ్రామంలో ఎన్నికల ప్రచారం రసవత్తరంగా సాగుతున్నాయి.ఎక్లాస్ పూరం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కే నరసింహులు ఈ సందర్భంగా మాట్లాడుతూ అలంపూర్ మాజీ శాసన సభ్యులు సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఎక్లాస్ పూరం గ్రామంలో నామినేషన్ వేయడం జరిగింది.గ్రామ ప్రజలు అందరు కలిసి ఫుట్ బాల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరుతున్నారు.



# ప్రమాదకరంగా మారిన అయిజ - గట్టు ప్రధాన రహదారి

**పట్టణ బిజేపి అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి**

అలంపూర్ డిసెంబర్ 10(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల పరిదిలో

భారతీయ జనతా పార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి అద్వర్యంలో నాయకులు, ప్రజలతో కలిసి ప్రమాదకరంగా మారిన అయిజ%-%గట్టు ప్రధాన రోడ్డును పరిశీలించారు.

ఈ సందర్భంగా కంపాటి భగత్ రెడ్డి మాట్లాడుతూ

అయిజ నుండి గట్టు వరకు వెళ్లే ప్రధాన రహదారి పరిస్థితి రోజు రోజుకు మరింత దారుణంగా మారుతోంది. రహదారి మొత్తం గుంటలతో నిండిపోయి, సాధారణ ప్రయాణం కూడా ప్రాణాలను పణంగా పెట్టినంత ప్రమాదకరంగా మారింది. ప్రత్యేకంగా టూ వీలర్, త్రీ వీలర్, ఫోర్ వీలర్ వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ దుస్థితి ఒక్కరోజులో రాలేదు. నెలలుగా ఈ మార్గాన్ని వాడే ఏక్లాస్పురం, దేవబండ, గొర్లఖాన్దొడ్డి, గట్టు , కేటి దొడ్డి మండలం ప్రజలు పదేపదే చెప్పినా సంబంధిత శాఖలు, ప్రభుత్వం కేవలం నిర్లక్ష్యానికి మాత్రమే పరిమితం అయ్యాయి. వర్షాలు పడిన ప్రతిసారి ఈ రహదారి గుంటలు గంటలుగా మారి, చిన్నపాటి ప్రమాదాలు రోజువారీ వార్తలుగా మారాయి.ప్రజలు విద్య, వైద్యం, వ్యవసాయం, పనులు కోసం రాకపోకలు చేయాల్సిన ఇదొక ముఖ్యమైన



ప్రధాన మార్గం,అయితే ప్రభుత్వం ఈ విషయం పట్ల కనీస బాధ్యత కూడా చూపకపోవడం చాలా బాధాకరం అని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం తక్షణమే స్పందించి,

గుంటలు పూడ్చి, అర్ధసిద్ధమైన మరమ్మతులు చేసే పద్ధతిని మానుకుని,పూర్తిగా కొత్త రహదారి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలి,ప్రజలు అడుగుతున్నది ప్రత్యేక ప్రయోజనాలు కాదు, ప్రాథమిక హక్కు. బతికి ప్రయాణించే హక్కు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు వీరయ్యచారి, లక్ష్మణాచారి, రవి కుమార్, ప్రకాష్, నర్సిరెడ్డి, రవి గౌడ్, నాగరాజు, వీరేష్, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## పదవులను వ్యాపారంగా మార్చేవారిని ఓడించండి..

●ప్రజల కోసం కోట్లాడే వారిని గెలిపించండి..

●సిపిఐ ఎంఎల్ ఎన్ డి రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని..



ఇల్లందు,డిసెంబర్ 10(విజన్ ఆంధ్ర) గ్రామపంచాయతీఎన్నికల్లో సిపిఐ(ఎంఎల్ ) న్యూడెమో క్రసీబలపరుస్తున్న కొమ్ము గూడెం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కామ్రేడ్ సూర్ణపాక పార్వతిని గెలిపించాలని ప్రజా ప్రతినిధులుగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజీలేకుండా కృషి చేస్తారని, రాజకీయాలను పదవులను వ్యాపారంగా మార్చబోరని నమ్మి ఓటేసిన ప్రజలను నట్టేట ముంచి స్వార్థపరులు గా మారబోరని సిపిఐ(ఎం- ఎల్)రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు.సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్ర సీ తరఫున కొమ్ముగూడెం సర్పంచి అభ్యర్థి స్వ సూర్ణపాక పార్వతి,వార్డు సభ్యుల విజయాన్ని కోరుతూ రొంపేడు క్యాంపులో ఇంటింటి ప్రచారం లో సాదినేని పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి సూర్ణపాక పార్వతి, వార్డు సభ్యులు పార్టీ నాయకులు వేంపల్లి వెంకటేశ్వర్లు, చిన్నస్వామి తోడేటి నాగేశ్వరావు, ధనుంజయ,సురేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వీరశేఖర్ ను ఎన్నుకోవాలి

**అయిజ పట్టణ కాంగ్రెస్అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్**

**ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్ మద్దిలేటి**



అలంపూర్ డిసెంబర్ 10(విజన్ ఆంధ్ర): స్థానిక సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఏ. సంపత్ కుమార్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఐజ మండలం సింధనూర్ గ్రామ అభ్యర్థి వీరశేఖర్ కు మద్దతుగా అయిజ పట్టణ కాంగ్రెస్అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్ (న్యాయవాది),ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్ మద్దిలేటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా నాయకులు గడపగడపకు తిరుగుతూ రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వంలో చేసిన అనేక సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి హ్యాండ్ బ్యాగ్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం కొనసాగించారు.

రెండేళ్ల రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అనేక సంక్షేమ పథకాలైన ఫ్రీ బస్సు, ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్, రుణమాఫీ ,పంటకు 500 బోనస్సు ,ఇందిరమ్మ ఇండ్లు ,సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా ,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, బీసీ రిజర్వేషన్లు ,ఎస్సీ వర్గీకరణ, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు ,ఆర్టీసీ బస్సులు, ఇందిరా క్యాంటీన్లు, సోలార్ విద్యుత్ యూనిట్లు,ప్రభుత్వ ఉద్యోగాలు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ప్రచారాన్ని కొనసాగించారు. ఇకముందు కూడా గ్రామల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకే ఓటు వేయాలని సింధనూర్ గ్రామ అభ్యర్థిగా బలపరిచిన వీరశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం కొనసాగించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు సత్యారెడ్డి, వార్డు మెంబర్ అభ్యర్థులు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధం

**-మొదటి విడత 14 మండలాల్లో 318 గ్రామపంచాయతీలకు ఎన్నికలు**

**బరిలో 5600 మందిఅభ్యర్థులు ......**

**ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం**




నల్లగొండ ఆర్ సి, డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర) : నల్లగొండ జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కు జిల్లాలో అధికారులు సర్వం సిద్ధం చేశారు. జిల్లా వ్యాప్తంగా మొదటి విడత 14 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తుండగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. 14 మండలాలు మొత్తం 318 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తుండగా 5600 మంది అభ్యర్థులు బరిలో నిల్చున్నారు. మొదటి విడత ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తిచేసి ఆయా గ్రామాల పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రిని పంపించడం జరిగింది. మొదటి విడతలో భాగంగామొత్తం 14 మండలాల్లో 318 గ్రామపంచాయతీలలో ఎన్నికలు జరగవలసి ఉండగా 22 గ్రామ పంచాయతీల సర్పంచ్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా 14 మండలాల్లో 2870 వార్డులకు ఎన్నికలు జరగవలసి ఉండగా 375 మంది వార్డు మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మిగిలిన 296 గ్రామపంచాయతీ సర్పంచులకు,2495 వార్డులకు మొదటి విడత ఎన్నికలలో భాగంగా ఎన్నికల నిర్వహిస్తున్నారు. మొదటి విడత ఎన్నికలలో భాగంగా ఎన్నికల నిర్వహణకు 7000 మంది అధికారులు ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారు. అంతేకాక ఒక్కో మండలానికి రూట్ అధికారులతో పాటు, ఇద్దరు లేదా ముగ్గురు జోనల్ అధికారులను సైతం నియమించారు.ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు కలెక్టర్ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేశారు పోలింగ్ సిబ్బంది స్టాట్యుటరీ, నాన్ స్టాట్యుటరీ మెటీరియల్ ను పంపిణీ చేశారు, ఒకవేళ ఏదైనా మెటీరియల్ సరిపోకపోతే తక్షణమే ఎంపీడీవోను లేదా డిఆర్డిఓను సంప్రదించ విధంగా ఏర్పాటు చేశారు.. పోలింగ్ నిర్వహణ సమయంలో పోలింగ్ కేంద్రం నుండి ఎలాంటి పేపర్లు బయటకు వెళ్లకుండ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రకారం పోలింగ్ ప్రారంభం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.టెండర్, ఛాలెంజ్ ఓట్ల విషయంలో పూర్తి జాగ్రత్త ఉండే విధంగా, ఏవైనా గొడవలు జరిగేందుకు ఆస్కారం ఉంటే తక్షణమే పోలీసులకు సమాచారం అందే విధంగా కమ్యూనికేషన్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ప్రతి పోలింగ్ టీము వారికి సంబంధించిన రూటు, జోనల్ అధికారుల ఫోన్ నంబర్లు కలిగి ఉ ండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు . ప్రతి రెండు గంటలకు ఒకసారి టి పోల్ లో పోలింగ్ శాతాన్ని నమోదు చేసేందుకు ఏర్పాట్లు , పోలింగ్ సిబ్బంది బుధవారం సాయంత్రమే సంబంధిత పోలింగ్ కేంద్రాలకు వెళ్లే విధంగా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఓటర్లు ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం ఆమోదించిన 14 కార్డులలో ఏదో ఒక కార్డును గుర్తింపుగా చూపించి ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చూడాలని. పోలింగ్ ముగిసిన వెంటనే కౌంటింగ్ కు ఏర్పాటు చేయాలని, వెంటనే ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. సమస్యాత్మక మండలాలు గ్రామాలలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

## మానవ హక్కుల పరిరక్షణకై ఉమెన్ రైట్స్ కౌన్సిల్ - రాష్ట్ర హైకోర్టు మాజీ జస్టిస్




ఆర్మూర్ రెవిన్యూ డివిజన్ నిజామాబాద్ నవంబర్ 10 : తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మానవ హక్కుల గురించి పోరాడుతున్న ఏకైక సంస్థ జాతీయ ఉమెన్ రైట్స్ కౌన్సిల్ లేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ చంద్రకుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ జడ్జి కె పట్టాభి రామారావు మాట్లాడుతూ దేశంలో అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. శ్రీమతి పసునూరి అమర వేణు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మానవ హక్కుల గురించి సెమినార్ నిర్వహించడం ఆనందదాయకమని తాను కూడా రిటైర్డ్ అయిన తర్వాత మానవ హక్కుల కౌన్సిల్లో సభ్యత్వం తీసుకుంటానని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్ర నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం మాట్లాడుతూ ఇదివరకే మానవ హక్కుల కౌన్సిల్ ద్వారా పేద ప్రజల సమస్యలను తీర్చడం జరిగిందని ఇంకా కొన్ని సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లవలసిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ మానవ హక్కుల కౌన్సిల్లో ప్రతి ఒక్కరూ సభ్యత్వానికి కృషి చేయాలని సదస్సుకు హాజరైన వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులకు హాజరైన సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల కౌన్సిల్ అధ్యక్షులు టీ. సుబ్బారావు మట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ప్రతి పౌరునికి మానవ హక్కుల గురించి ప్రచారం చేస్తున్నామని అన్నారు. అనంతరం అంతర్జాతీయ మానవ హక్కుల సదస్సులో భాగంగా కాకతీయ యూనివర్సిటీ హన్మకొండలో జరిగిన ఉమ్మడి రాష్ట్రాల సదస్సులో పాల్గొన్నారు.అనంతరం జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు అయిలినేని శ్రీనివాసరావు సదస్సును ఉద్దేశించి మాట్లా డుతూ భారతదేశంలోని ప్రతి పౌరుడు తమ హక్కులను గురించి తెలుసుకోవలసిన బాధ్యత ప్రతి పౌరుపై ఉందని, యావత్ భారతదేశంలో కాకుండా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లో వివిధ జిల్లాల బాధ్యులు చురుకుగా పని చేస్తున్నారని ఇంకా మానవ హక్కుల కౌన్సిల్ సిద్ధాంతాల గురించి తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో తెలియని వారికి తెలియజేసే విధంగా పని చేయాలని వివిధ జిల్లాల నుండి వచ్చిన అధ్యక్ష కార్యదర్శులకు జాతీయ అధ్యక్షులు అయిలినేని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ సమాజంలోఅవినీతి కి వ్యతిరేకంగా పోరాటం చెయ్యాలని నేటి పరిస్థితుల్లో యువత అవినీతికి వ్యతిరేకంగా ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. బుధవారం రోజు జరిగిన సెమినర్ ను మానవ హక్కుల కౌన్సిల్ బాధ్యులైన మీరుగు బాబు, చందమలయ్య, పి. మహిపాల్, టీ. కల్యాణి నేతృత్వంలో కాకతీయ యూనివర్సిటీ హనుమకొండలో నిర్వహించి విజయ వంతం చేసినందుకు హనుమకొండ జిల్లా బాద్యుల్ని అయిలినేని శ్రీనివాసరావు కొనియాడారు.

# భూపాలపల్లి జిల్లా తపస్ నూతన జిల్లా కార్యవర్గ ఎన్నిక

## -జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములుకల్ల తిరుపతి,పత్తి వెంకటరామిరెడ్డి.



రేగొండ,డిసెంబర్ 10 ( విజన్ ఆంధ్ర): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం తపస్ సంఘం నూతన జిల్లా కార్యవర్గ ప్రశాంత వాతావరణంలో పారదర్శంగా ఎన్నికలు సజావుగా ఏకగ్రీవంగా శాంతియుతంగా, పారదర్శకంగా జరిగాయి.ఈ ఎన్నికల్లో ములకల్ల తిరుపతి జిల్లా అధ్యక్షులుగా, పత్తి వెంకట్రామిరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ ఐల్నేని నరేందర్ రావు ప్రకటించారు.ఎన్నికల ప్రక్రియను. రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు ఐల్నేని నరేందర్ రావు పాల్గొనగా,జోనల్ ఎన్నికల పరిశీలకులు వరదరాజ ఆచార్య,జిల్లా ఎన్నికల పరిశీలకులు దాస్యం రామానుజన్ ల ఆధ్వర్యంలో పర్యవేక్షించి నిబంధనలకు అనుగుణంగా నూతన కమిటీని నియమించడంతో పాటు రెండవసారిగా తిరిగి తిరుపతి అధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల వారిని, నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవత్ సురేష్ హాజరై నూతనంగా ఎన్నికైన నాయకత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా తపస్ సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం కొత్త అధ్యక్ష%-%ప్రధాన కార్యదర్శులు సమష్టిగా కృషి చేస్తారనే నమ్మకాన్ని వారు వ్యక్తపరిచారు.నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ.. ముందు ముందు సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి, సభ్యులకు సేవలను విస్తరించడానికి తమ వంతు ప్రయత్నం నిరంతరం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు, మారబోయిన మహేందర్, కొడకండ్ల శ్రీకాంత్, పరమరాజుల సుధాకర్, సట్లపల్లి మధు,లకు%శీ% రంజిత్ కుమార్ , నల్లెల కర్ణాకర్ ,సముద్రాల గిరిధర్, రామకృష్ణ ,లక్ష్మీపతి ,స్వామి ,ప్రవీణ్ మరియు సంఘం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన నాయకత్వానికి తమ మద్దతు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా తపస్ సంఘం పటిష్టతకు ఈ ఎన్నికలు సానుకూల మార్పులకు దారితీయనున్నాయని ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు.

# ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు అనుమతి

రేగొండ,డిసెంబర్10( విజన్ ఆంధ్ర) : మూడు విడతల్లో జరుగు గ్రామ పంచాయతి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఈ నెల 11, 14, 17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు ఓటరు స్లిప్పుతో పాటు 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి తమ వెంట తీసుకెళ్లాలని ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. ఈ మేరకు పోలింగ్ కేంద్రాలలో ఓటు వేసే ఓటర్లు కింది వాటిలో ఏదైనా గుర్తింపు కార్డు కలిగి ఉండి తమ వెంట తీసుకెళ్లాల్సిన 1) ఓటర్ కార్డు లేదా2) ఆధార్ కార్డు 3) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు 4) ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్ 5) కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు 6) డ్రైవింగ్ లైసెన్స్ 7) పాన్ కార్డ్ 8) ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధృవీకరణ పత్రాలు9) ఇండియన్ పాస్పోర్ట్ 10) ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్11) కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు12) ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు
13) దివ్యాంగుల గుర్తింపు కార్డు14) పట్టాదార్ పాస్ పుస్తకం15) రేషన్ కార్డు
16) ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం17) ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్18) ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్ స్మార్ట్ కార్డు పై వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటరు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటర్లకు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

# సేవ చేసే భాగ్యం కల్పించండి

## సర్పంచ్ అభ్యర్థి కనకమెడల శ్రీనివాసరావు




బాన్సువాడ డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర). సేవ చేసే భాగ్యం కల్పించండి అని బుధవారం బాన్సువాడ నియోజకవర్గం లోని బాకర్ ఫారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కనకమెడల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామ ప్రజల సంక్షేమం కోసం సమస్యల పరిష్కారం నిరంతరం కష్టపడుతున్న మీ బిడ్డగా ఉంగరం గుర్తుతో మీ ముందుకు వస్తున్న ఓట్లు వేసి ఆశీర్వదించి ఆదరించండి నా జీవితాంతం మీకు సేవ చేస్తా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఉంగరం గుర్తుకు ఓటు వేసి గ్రామ బాధ్యతల ను నాకు అప్పగించండి పారదర్శకత తో పని చేస్తా ప్రమాణం చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి నిజాంబాద్ డిసిసిబి మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి సహాయ సహకారాల తో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఉన్నట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ వారి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ సేవ చేస్తానని కనకమెడల శ్రీనివాసరావు అన్నారు. గ్రామంలో ప్రజలకు త్రాగునీరు, వీధిదీపాలు, రోడ్లు, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని భరోసా కల్పించారు. ఈనెల 11 న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# అతి వైభవంగా గణిత అష్టావధానం



యాదమరి, డిశంబర్ 10 (విజన్ ఆంధ్ర) : చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, యాదమరి మండలం, కె.గొల్లపల్లె గణిత అష్టా అవధాని హెచ్.అరుణ శివప్రసాద్ చే యాభై వ అష్ట అవధానం ను హెచ్.యం. కం ప్రిన్సిపాల్ ఎ.పి.లలిత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్య క్రమం గణిత విభాగం ఉపాధ్యాయులు కనకాచారి, యం. భారతి, రాకేష్ సహకారంతో నిర్వహించడం జరిగింది. 8మంది పృచ్ఛకులు వచ్చి గణితంలో ప్రశ్నలు మీద ప్రశ్నలు వేస్తుంటే అవధాని చక్క చక్క ని సెకన్లలలో జవాబు చెప్తుతూ ఉంటే, అందరు అశ్చర్యపరచి అనందించినారు. ఈ కార్యక్రమంనకు మండల విద్యాశాఖ అధికారులు టి.రుక్మిణీ మ్మ,హెచ్.ఎల్.ఎన్ ప్రసాద్, బంగారు పాళ్యం విద్యాశాఖ అధికారి ఎస్.రమేష్ బాబు, రిటైర్డ్ హెచ్.సరల, యం.యూషప్, చంద్ర శేఖర్, రాజ్యలక్ష్మి, చిట్టెమ్మ, మాధ్య్ పోరం నాయకులు చంద్రమ్మ నాయుడు, జె.వి.వి ప్రతినిధులు విచ్చేసినారు. ఈ కార్యక్రమం అనంతరం అవధాని అరుణ్ పాఠశాల ఉపాధ్య బృందం ఘనంగా, సత్కరించి సన్మానించిచారు. ఈకార్యక్రంనకు సుమారుగా వందమందికి పైగా ఉపాధ్యాయ, మేధావులు విచ్చేసారు. మండలంలోనే ఇలాంటి అష్టావధానం కార్యక్రమం మొట్టమొదటిది.ఇదే అనుటలో సందేహంలేదు.

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

## సర్పంచ్ అభ్యర్థి ఉద్దెర సంధ్యారాణి రాజ్ కుమార్



బాన్సువాడ డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర). ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అని బుధవారం బాన్సువాడ మండల పరిధి లోని ఇబ్రహీంపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉద్దెర సంధ్యారాణి రాజకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. గ్రామ ప్రజల సంక్షేమం కోసం సమస్యల పరిష్కారం నిరంతరం కష్టపడుతున్న మీ బిడ్డగా ఉంగరం గుర్తుతో మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించి ఆదరించండి నా జీవితాంతం మీకు సేవ చేస్తా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఉంగరం గుర్తుకు ఓటు వేసి గ్రామ బాధ్యతల ను నాకు అప్పగించండి పారదర్శకత తో పని చేస్తా ప్రమాణం చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాల తో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఉన్నట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ వారి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ సేవ చేస్తానని సంధ్యారాణి రాజ్ కుమార్ అన్నారు. గ్రామంలో ప్రజలకు త్రాగునీరు, వీధిదీపాలు, రోడ్లు, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని భరోసా కల్పించారు. ఈనెల 17న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బార్ అధ్యక్షుడు గుడిసె సదానందం



వేములవాడ ఆర్ సి డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర) : భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను బుధవారం రోజున రాజన్న సిరిసిల్ల పార్టీ కార్యాలయంలో వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల సదానందం కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు

## అధికార పార్టీని వీడుతున్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు

హుజూర్ నగర్ డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర): స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతున్న సమయంలో అధికార పార్టీ నీ వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరికలు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు బుధవారం మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి. మాజీ ఎంపీటీసీ బూఖ్య జ్యోతి అశోక్ ఆధ్వర్యంలో మండలంలోని చెన్నై పాలెం గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు వారందరికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బానోతు ఆలీ నాయక్ భూక్య శివనాయక్ బానోత్ కృష్ణ నాయక్ బానోతు నాగేశ్వరరావు బానోతు బాలు నాయక్ బానోతు నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# నేడే పోలింగ్

- ఆది ఇలాకా లో గెలిచేదెవరో....?
- రుద్రంగి వైపే నియోజకవర్గ చూపు....
- గెలుపే ధ్యేయంగా సర్వశక్తులు ఒడ్డున ప్రధాన పార్టీలు....
- ఓటుకు వెయ్యి నుంచి రెండువేల మధ్య పంపిణీ...
- మహిళా ఓటర్లకు నగదు తో పాటు చీరలు అందజేత...
- ఎన్నికలు సజావుగా జరగాలి - ఎన్నికల అధికారి..

రుద్రంగి, డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర): సమయం ఆసన్నమైంది, ఎన్నికల్లో అత్యంత కీలక ప్రక్రియ మరికొన్ని గంటల్లో తెరలేవనుంది. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే పుట్టిన గడ్డ రుద్రంగి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల పోలింగ్ నేడు జరగనుంది. వేములవాడ నియోజకవర్గంలో అందరి చూపు రుద్రంగి వైపే ఉండడం, ఎవరు గెలుస్తారనేదే ప్రశ్నార్థకరంగా మారింది. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు ఓటు ద్వారా తీర్పు ఇవ్వనున్నారు. ఎన్నికలు సజావుగా స్వేచ్ఛగా జరగడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరగగా సాయంత్రం ఏడు గంటలకు ఎన్నికల తీర్పు వెలువలనుంది. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి ఎన్నికల సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి తీసుకొని సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఓటింగ్ సమయంలో ఒత్తిడికి గురికాకుండా, నిర్లక్ష్యం ప్రదర్శించకుండా విధులు నిర్వహించాలని మండల ఎన్నికల అధికారి సిబ్బందికి సూచించారు.

**- ప్రచారం ముగిసిన మరుక్షణం నుంచే....**

ఎన్నికల ప్రచారం ముగియగానే రాజకీయ పార్టీలు ప్రలోభాలకు తెరలేపాయి ఓటర్లను రహస్యంగా కలుస్తూ నగదు పంపిణీకి తెలియలేపాయి ఇంటింటికి వెళ్లి ఓటుకు 500 నుంచి 2000 చొప్పున నగదు పంపిణీ చేపట్టినట్టు ప్రచారం జరుగుతుంది దీనికి తోడు థాయలాలు కూడా అందిస్తాయని తెలుస్తోంది. ఒక రాజకీయ పార్టీ మహిళలకు నగదు తో పాటు చీరలు కూడా పంచడం, మహిళ ఓటర్లను ఆకర్షించేందుకు ఓ ప్రధాన రాజకీయ పార్టీ గట్టిగా దృష్టి సారించినట్లు ప్రచారం జరుగుతుంది. ఓటరుగా ఉన్నవారికి నగదు ఇవ్వడంతో పాటు గ్రూపు సభ్యుల ఉన్న మహిళలకు అదనంగా గ్రూప్ లీడర్లకు అధికంగా నగదు పంచినట్లు పలువురు చెప్పుకుంటున్నారు మరో ప్రధాన పార్టీ ఓటర్లకు వెయ్యి రూపాయల నగదు పంపిణీ పూర్తి చేసిందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

**- పోలింగ్ పర్యవేక్షణ కోసం....**

నేడు పోలింగ్ జరిగిన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఆయా పార్టీల నేతలు కార్యకర్తలకు ఆదేశాలు అందజేశారు .పోలింగ్ బూత్ ఏజెంట్ నుంచి అభ్యర్థి వరకు అందరూ సాయంత్రం వరకు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏలాంటి అబంచనీయ సంఘటనలు జరగకుండా కట్టిదిట్టమైన ఏర్పాటు చేసినట్టు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్నికల వేళ ఓటర్లను మభ్య పెట్టేందుకు అభ్యర్థులు నగదు అందజేయడం, తాయిలాలు అందించడంలో పోలీసుల నిఘా కరువైందని పలువురు చర్చించుకుంటున్నారు.

## కక్షిదారుల కొరకు కోర్టులో త్రాగు నీరు ఏర్పాటు..

### జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ఆధ్వర్యంలో..



ఇల్లందు, డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు స్థానిక ఇల్లందు కోర్టు ఆవరణం నందు ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కక్షిదారుల కొరకు త్రాగు నీటిని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కటింగ్ చేసి కక్షిదారులకు త్రాగు నీటిని అందజేశారు. అనంతరం వారు కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ.. ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కక్షదారుల కొరకు త్రాగునీటిని ఏర్పాటు చేయడం సంతోషకరమని సుదూర ప్రాంతాల నుంచి కోర్టు వచ్చే కక్షిదారులకు మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ముఖ్యంగా త్రాగునీరు లేక వయోవృద్ధులైన కక్షిదారులు, కక్షిదారుల వెంట వచ్చే పిల్లలకు దాహార్తి తీర్చడానికి ఎంతో ఉపయోగపడుతుందని మునుముందు ఇలాంటి మౌలిక సదుపాయాలు కక్షిదారుల కోసం ఏర్పాటు ఎంతో అవసరమని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామ హేశ్, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తీక్, సీనియర్ న్యాయవాదులు దంతాల ఆనంద్ ,ఎన్. వెంకటేశ్వర్లు, పి. బాలకృష్ణ, బి. ఊర్మిళ, జూనియర్ న్యాయవాదులు పి.ధనంజయరావ్, భరత్, పూజ, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కొలామాలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

## - మంగ్ సమజ్ ఆడపడుచులు

గాదిగూడ, సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర):మాంగ్ సమాజ్ ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి గాదిగూడ మండల కేంద్రంలోని కొలమా గ్రామంలో మంగ్ సమాజ్ ఆడపడుచులు ఘనంగా బతుకమ్మ ఉత్సవ సంబురాలను జరుపుకున్నారు. ఈ ఉత్సవంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు, బాలికలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ముగ్గుల పోటీలో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని మాంగ్ సమాజ్ గాదిగూడా మండలం అధ్యక్షులు కాంబ్లే నాగ్ నాథ్ మాంగ్ తెలిపారు.మంగ్ సమాజ్ యువతీలు పండుగుల ఉత్సవాలతో పాటు ఉన్నత చదువు చదువుకొని మంగ్ సమాజ్ పేరు ప్రపంచానికి తెలిసేలా పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాంగ్ సమాజ్ కొలమా గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి ఘెరే దయానంద్, మాంగ్,కె శివాజీ మాంగ్,జి సునీల్ మాంగ్,టి భగవాన్ మాంగ్,కె రాజు మాంగ్,కె.దయానంద్ మాంగ్,కె చంద్రకాంత్ మాంగ్,టి ఆనంద్ మాంగ్, టి సాయినాథ్ మాంగ్,టి రాజు మాంగ్,జె మాధవ్ మాంగ్ లతో పాటు మాంగ్ సమాజ్ గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## పార్వతీపురం వసతి గృహంలో ఆరున్నర అడుగుల నాగుపాము కలకలం..

### చాకచక్యంగా పట్టుకున్న స్నేక్ క్యాచర్ జగదీష్..



వేములవాడ ఆర్ సి డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర) : దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవాలయ పరిసరాల్లో మరోసారి పాము దర్శనమిచ్చి భక్తుల్లో భయం పుట్టించింది. పార్వతీపురం వసతి గృహంలో బుధవారం ఉదయం సుమారు ఆరున్నర అడుగుల అడుగుల ఎత్తు గల నాగుపాము కనిపించడంతో వెంటనే స్నేక్ క్యాచర్ జగదీష్‌ను అధికారులు తెలియజేశారు.జగదీష్ చాకచక్యంగా స్పందించి పామును గోనెసంచిలో బంధించి, ఊరు బయట నిర్మానుష ప్రాంతాల్లో సురక్షితంగా వదిలిపెట్టాడు. గతంలో కూడా దేవాలయ ప్రాంగణం, వసతి గదులు, సెకండ్ బైపాస్ ప్రాంతాల్లో కొండచిలువలు, నాగుపాములు సంచరించిన అనేక సందర్భాల్లో ఇదే వ్యక్తి పాములను సురక్షితంగా పట్టుకున్న విషయం తెలిసిందే.

అయితే గత కొన్ని ఏళ్లుగా దేవస్థానంలో స్నేక్ క్యాచర్ పోస్టు ఖాళీగా ఉండటం వల్ల అత్యవసర సమయంలో నిపుణుడు అందుబాటులో లేకపోవడం భక్తులను ఆందోళనకు గురిచేస్తోంది. ఆలయానికి వచ్చే రాజన్న%–%భీమన్న భక్తుల రక్షణ కోసం తక్షణమే స్నేక్ క్యాచర్‌ను నియమించాలని పలువురు భక్తులు దేవస్థాన అధికారులను కోరుతున్నారు.దేవాలయ ప్రాంతం చెరువును ఆనుకుని ఉండటంతో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని, శాశ్వత సిబ్బంది లేకపోవడం సమస్యగా మారిందని భక్తులు అభిప్రాయపడుతున్నారు.

# నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలి...

### మండలాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలన

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



ముత్తారం,మంథని,డిసెంబర్ 10(విజన్ ఆంధ్ర) : పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం మొదటి విడత పోలింగ్ జరిగే మంథని, ముత్తారం,రామగిరి, కమానపూర్,కాల్వ శ్రీరాంపూర్, మండలాల లోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మొదటి విడత పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 11 న జరుగుతున్నాయని,ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విధంగా నిబంధనలు పాటిస్తూ తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఎక్కడ ఎటువంటి అలసత్వం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని తెలిపారు.ఎన్నికల విధిని నిర్వహించే సిబ్బందికి గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శు లు, ఎంపిడిఓ లు అవసరమైన తాగునీటి వసతి,వైద్య శిబిరం, అల్పాహారం,భోజన వసతి, ఎలక్ట్రిసిటీ,వాహనాలు ఇతర అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏసిపి రమేష్, జడ్పీ సీఈవో నరేందర్,ఆర్డీవోలు గంగయ్య,సురేష్ ,ఎంపీడీవో లు, ఎం.పి.ఓ.లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఊరి కోసం సేవకుడై మాజీ ఎంపిటిసి కొత్తపల్లి హారిక అశోక్...



ఆర్మూర్ డివిజన్( విజన్ ఆంధ్ర) డిసెంబర్ 10 : కమ్మర్పల్లి మండల కేంద్రంలో తన కోసం ఆలోచించే వాడు మనిషి, జనం కోసం ఆలోచించే తత్వం ఉన్న వ్యక్తి చక్రవర్తి అయ్యాడు, అదే స్ఫూర్తితో సర్పంచ్ గా పోటీ చేస్తూ హారిక అశోక్ బ్యాటు గుర్తు ప్రచారం నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న మాజీ ఎంపిటిసి కొత్తపల్లి హారిక అశోక్ జనసేవకుడిగా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తి తీర్చడం కోసం రూ, 1 లక్షలు సొంత ఖర్చులు వెచ్చించి బోర్లు తవ్వించి మోటార్లను బిగించి నీటి సమస్యలను తీర్చారు, పదవిలో లేకున్నా గ్రామ

ప్రజల అవసరాలను సమస్యలను రైతుల ఇబ్బందులను గుర్తించి పరిష్కరిషించే తత్వం ఉన్న కమ్మర్పల్లి బిఆర్ఎస్ పార్టీ బలపరిచినసర్పంచ్ అభ్యర్థి మాజీ ఎంపిటిసి కొత్తపల్లి హారిక అశోక్ నుఎలాగైనా ఈసారి గెలిపించుకోవాలని ఓటర్లు డిసైడ్ అయినట్టు విశ్వసనీయ సమాచారం,

**సర్పంచ్ అభ్యర్థిగా ప్రజాసేవకై ముందుకొచ్చిన మాజీ ఎంపిటిసి కొత్తపల్లి హారిక అశోక్**

**అడుగు అడుగున జన నీరాజనం అందుకుంటున్న మాజీ ఎంపిటిసి కొత్తపల్లి హారిక అశోక్**

**బ్యాటు గుర్తుతో జనం ప్రభంజనం సృష్టిస్తూ ప్రచారంలో ముందుకు**

**కమ్మర్పల్లిలో బ్యాటు గుర్తుకే విశేష స్పందన..**

**గెలుపు దిశగా అడుగులు....**

జరగబోయే ఎన్నికల్లో కమ్మర్పల్లి సర్పంచిగా విజయ డంక మోగించడం ఖాయమని జనం చెప్పుకుంటున్నారు, జనసేనకుడిగా విశ్వాసాన్ని చూరగోన్న అశోక్ సర్పంచ్ గా గెలిచి చక్రవర్తిగా చరిత్ర సృష్టించడం ఖాయం అంటున్నారు,కమ్మర్పల్లి సర్పంచ్ గా గెలిచి యువ నాయకుడిగా చరిత్ర సృష్టించడం ఖాయం అంటున్నారు, కమ్మర్పల్లి ప్రజలు కమ్మర్పల్లి గ్రామం ఉంగరం గుర్తుకు విశేష స్పందన లభిస్తుంది......

# శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ధ్వజారోహణ



గద్వాల డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర) : గద్వాల పట్టణంలోని బీఎ్ం నగర్ శ్రీ సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 10 నుండి 12 వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా బుధవారం ఉదయం పుణ్యావచనం, అంకురారోహణం, ధ్వజారోహణ, బేరి పూజ, హెూమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం కళ్యాణోత్సవం ప్రసాద వితరణ జరుగుతాయని తెలిపారు. 11న నిత్య హెూమం, సాయంత్రం రథోత్సవం, స్వామి వారి సేవ, ఊరేగింపు, ఉంజల్ సేవ, ప్రసాద వితరణ 12న పారువేట తీర్థావళి నాగవల్లి పూర్ణాహుతి దేవతా విసర్జన కార్యక్రమాలు జరుగుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాద్రి రెడ్డి, దేవాలయ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి నా బాధ్యత

**- కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించండి**

**- ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా**

**- సర్పంచ్ అభ్యర్థి బూర్గు మధుమోహన్**

గజ్వేల్ నియోజకవర్గం 10 డిసెంబర్ 2025 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం మేధినిపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న బూర్గు మధుమోహన్ బుధవారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం బూర్గు మధుమోహన్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, సేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని, పనిచేసే తత్వం, ప్రజా సమస్యలపై అవగాహన ఉన్నదని గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి, నాకు మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తు మీద వేసి గెలిపించాలని, అలాగే మా ప్యానల్ వార్డు మెంబర్ అభ్యర్థులకు వారికి కేటాయించిన గుర్తులపై అమూల్యమైన ఓటు వేయాలని కోరారు. చదువుకున్న వ్యక్తిగా తనకు గ్రామంపై, గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో పలు అభివృద్ధి పనులతో పాటు గ్రామంలో సిసి రోడ్లు, గ్రామ పర్యవేక్షణ కోసం సీసీ కెమెరాలు, గ్రామంలోని పాఠశాల విద్యార్థుల నైపుణ్యతను పెంపొందించడానికి వివిధ రకాల గేమ్స్, గ్రామంలోని మహిళల కోసం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీల వంటి వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలందరూ ముఖ్యంగా యువత, మహిళలు పార్టీలకతీతంగా కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని కోరారు. అనంతరం మాజీ ఉపసర్పంచ్ చింతల నాగరాజు మాట్లాడుతూ మధుమోహన్ చదువుకున్న వ్యక్తి అని, గ్రామం పై అవగాహన ఉందని మేము పూర్తిగా మధుమోహన్ కు మద్దతు తెలుపుతున్నామని, గ్రామ ప్రజలందరూ మధుమోహన్ ను కేటాయించిన కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, బూర్గు కనకయ్య, బూర్గు నరేష్, పిష్కె సాగర్, సంగ మహేందర్, దాసరి లింగం, బూర్గు స్వామి, బూర్గు నవీన్, బూర్గు నరేష్, బూర్గు కర్ణాకర్, బూర్గు కవిత, సంగ రమేష్, సంగ కర్ణాకర్, బూర్గు కనకరాజు, బూర్గు పెద్ద కర్ణాకర్, బూర్గు రాజ్ కుమార్, బూర్గు నాగరాజు, బూర్గు మహిపాల్, గ్రామ మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థుల విజయమే లక్ష్యం : పామెన భీమ్ భరత్

షాబాద్,డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బలపరిచి విజయం దిశగా నడిపించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జ్ పామెన భీమ్ భరత్ పేర్కొన్నారు. ఈనెల 14, 17 తేదీల్లో జరగనున్న రెండో, మూడో విడత పోలింగ్ నేపథ్యంలో బూత్, గ్రామ, ఇందిరమ్మ, దేవాలయ కమిటీలు, మండల స్థాయి నాయకులు పూర్తిస్థాయిలో ప్రచారంలో పాల్గొనాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలను ఓటర్లకు విశదీకరించి ప్రజల్లో నమ్మకం పెంపొందించాల్సిన అవసరాన్ని భీమ్ భరత్ ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా బుధవారం షాబాద్ మండలం సంకెపల్లిగూడ, కొమరబండ గ్రామాల్లో ఇంటి ఇంటి ప్రచారంలో పాల్గొన్న ఆయన కొమరబండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి చేవెళ్ల అక్షర అలియాస్ లావణ్య బ్యాట్ గుర్తుకు, సంకెపల్లిగూడ సర్పంచ్ అభ్యర్థి కుమ్మరి లావణ్య చెన్నయ్య కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి అని ఓటర్లను అభ్యర్థించారు.



# గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లు పూర్తి

**→ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ.లి**

**→ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించి సూచనలు చేసిన కలెక్టర్**



రేగొండ,డిసెంబర్ 10(విజన్ ఆంధ్ర): గ్రామ పంచాయతీల మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మొదటి విడత ఎన్నికలు గురువారం జరగనున్న నేపథ్యంలో రేగొండ గోరికొత్తపల్లి మండలాల గ్రామపంచాయతీ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం సందర్శించి ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రేగొండ, కొత్తపల్లి గోరి మండలాలలలోని జిల్లా పరిషత్ పాఠశాలలలో

సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసిప్షన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రేగొండ, గణపురం, కొత్తపల్లి గోరి, మొగుళ్లపల్లి మండలాల్లోని 55701 మంది పురుషులు, 58304 మంది.మహిళలు, ఇతరులు 2 మొత్తం 114007 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 11వ తేదీన జరుగనున్న పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని, మధ్యాహ్నం 1 గంట వరకు పూర్తి చేసి, 2 గంటల నుండి లెక్కింపు ప్రారంభించాలని సూచించారు. లెక్కింపు. పూర్తి తదుపరి పరిశీలకుల అనుమతి తరువాత విజేతలకు ప్రకటించాలని తెలిపారుఎం పీ.ఓలు, ఓ.పీ.ఓలు అందరు హాజరయ్యారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పిఓలు, ఓపివోలతో ముకాముఖీ అయిన కలెక్టర్ ఏ ఏ గ్రామాలలో విధులు నిర్వహించే సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.కాగా పోలింగ్ కు కావలసిన మెటీరియల్ పరిశీలించారా, అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. పోలింగ్ నిర్వహణ, తదుపరి ఓట్లు లెక్కింపులో ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలింగ్ సామాగ్రి తరలింపును రూటు అధికారులు పర్యవేక్షణతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉండాలని తెలిపారు. మొదటివిడత ఎన్నికలు నిర్వహణలో 35 మంది సూక్ష్మ పరిశీలకులు, 38 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, 20 క్రిటికల్, సెన్సిటివ్ కేంద్రాలలో పటిష్టమైన బందోబస్తు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగొండ మండల ప్రత్యేక అధికారి సునీల్, ఎంపీడీవో యం వెంకటేశ్వర్లు, తహసిల్దార్ కె శ్వేత, కొత్తపల్లిగోరి తహసిల్దార్ లక్ష్మీరాజయ్య, ఎంపీడీవో రాంప్రసాద్ ఎంఈఓ రాజు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రిపోర్టర్ లక్ష్మణ్‌ను పరామర్శించిన అవినాష్ రెడ్డి

షాబాద్,డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర): షాబాద్ మండలంలోని ప్రజాప్రతిభ పత్రిక రిపోర్టర్ ముక్కు లక్ష్మణ్ కుటుంబాన్ని మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి పరామర్శించారు. లక్ష్మణ్ తండ్రి ముక్కు ఇస్తారయ్య మంగళవారం మృతి చెందడంతో, విషయం తెలిసిన అవినాష్ రెడ్డి బుధవారం ఉదయం నరెడ్లగూడ గ్రామానికి చేరుకున్నారు. మృతదేహం వద్ద కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పి సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం రిపోర్టర్ లక్ష్మణ్‌తో మాట్లాడి ఓదార్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు నక్క శ్రీనివాస్ గౌడ్, ముక్కు విశ్వం, గ్రామస్తులు బర్క కృష్ణ, బాలరాజ్, వెంకటేష్, సంజీవ ఉన్నారు.

## పార్థివ దేహాలకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

ముత్తారం,డిసెంబర్ 10(విజన్ ఆంధ్ర) : ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో మేడిపల్లి రాధమ్మ,కంకణాల నరసింహారెడ్డి లు మరణించగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ వారి పార్థీవ దేహాలకు నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరామర్శించారు.అనంతరం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.వారి వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి,పాక్స్ మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,నాయకులు మహేందర్,స్వామి, పాపారావు, ఉన్నారు.

# ఆదరించి గెలిపిస్తే... అభివృద్ధి చేసి చూపిస్తా

పెన్ పహాడ్, డిసెంబర్ 10 ( విజన్ ఆంధ్ర) : ప్రజలు ఆదరించి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని మేఘ్య తండా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఆంగోతు రాందాస్ అన్నారు. బుధవారం గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు. వృద్ధులు వితంతువులు, అందరికీ పింఛన్లు అందించే విధంగా కృషి చేస్తానని వెల్లడించారు.గ్రామంలో మురికి కాలువల సమస్యలు లేకుండా అండర్ డ్రైనేజీ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ముందుంటానన్నారు. ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలన్న సంకల్పంతో సర్పంచ్ బరిలో నిలిచానని,



పార్టీలకు అతీతంగా ప్రజలు ఆదరించి ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆంగోతు రెడ్యా, కురువ, సతీష్, లకావత్ గణేష్, ఆంగోతు శ్రీరాములు, ఆంగోతు లక్ష్మి, ఆంగోత్ వీరు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ బండారి భారతమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



చేవెళ్ళ,డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర): చేవెళ్ళ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి అమ్మ స్వర్గీయ బండారి భారతమ్మ దశదిన కర్మ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి చేవెళ్ళ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీమ్ భరత్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి హాజరై, ఆమె చిత్రపటానికి పూలమాలలు సమర్పించి వారిని స్మరించుకున్నారు. నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు.. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆమె కుటుంబానికి దేవుడు ధైర్యం ప్రసాదించాలని కోరుకుంటున్నాం అని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు నాయకులు దేవర వెంకట్ రెడ్డి, జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, శశిధర్ గౌడ్, గంగి యాదయ్య, రామ్ రెడ్డి, దేవుని శర్వలింగం, ఆంజనేయులు గౌడ్, మధుసూదన్ గుప్తా, గుండాల రాములు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలల్లో జోరుగా సర్పంచ్ అభ్యర్థుల ప్రచారం..



చేవెళ్ల,డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర) : చేవెళ్ల మండల పరిధిలోని గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థుల ప్రచారం జోరుగా సాగుతున్నది. బుధవారం ఈర్లపల్లి, ముడిమ్యాల్, కమ్మెట, కౌకుంట్ల, గుండాల, ఆలూర్ తదితర గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు వనం ప్రవీణ రవీందర్ రెడ్డి, ఊరడి వెంకటేశ్, బచ్చంగారి నాగేశ్వర్‌రెడ్డి, కసిరె విజయలక్ష్మి తదితరులు జోరుగా ప్రచారం నిర్వహించారు. చేసిన అభివృద్ధి పనులు వివరిస్తూ అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. నాయకులు వంగ శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గోనె కరుణాకర్ రెడ్డి, కమ్మెట మాజీ సర్పంచ్ పట్లోళ్ల హన్మంత్ రెడ్డి, ముడిమ్యాల్ మాజీ సర్పంచ్ శేరి స్వర్ణలతాదర్శన్, వనం మహేందర్ రెడ్డి, ఈర్లపల్లి మాజీ ఉప సర్పంచ్ స్వర్ణలతా భాస్కర్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# సర్పంచ్ వార్డు సభ్యులు బాల్యానికి భరోసా నివ్వాలి

### అఖిల భారత బాలల హక్కుల పరిరక్షణ వేదిక

### జాతీయ అధ్యక్షులు ఆర్ వెంకట్ రెడ్డి

సూర్యాపేట డిసెంబర్ 10:(విజన్ ఆంధ్ర) : ముందుగా పంచాయతీ ఎన్నికలలో పోటీ పడుతున్నఅభ్యర్థులందరికీ అభినందనలు.

దాదాపు 34 సంవత్సరాల క్రితం 1992వ సంవత్సరంలో భారతరాజ్యాంగాన్ని 73వ మరియు 74వ సవరణలు చేసి పంచాయితీ రాజ్ వ్యవస్థ పునర్నిర్మాణంలో భారత ప్రభుత్వం ఒక చారిత్రాత్మక అధ్యాయానికి తెరలేపింది. అణగారిన వర్గాలకు, దోపిడీకి గురిగా పడుతున్న ప్రజానీకానికి, సామాజిక న్యాయానికి ఆమడ దూరంలో ఉన్న వర్గాలకు స్వాతంత్ర్య ఫలాలను స్వేచ్ఛను అందించాలంటే పటిష్టమైన స్థానిక ప్రభుత్వాల వ్యవస్థ అవసరం. అని గుర్తించి ఈ సవనరణ జరిగినది. 73 మరియు 74 రాజ్యంగా సవరణ ద్వారా స్థానిక ప్రభుత్వాలను అధికారాలు, బాధ్యతలు మరియు ఎస్సి, ఎస్టీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించి ఒక విప్లవాత్మకమైన మార్పుకు నాంది పలికారు. పౌరులు అవసరాల తగ్గట్లుగా సామాజిక న్యాయం సాధికారత వైపు పయనించదానికి మార్గం కూడా మొత్తంగా చూస్తే రాజ్యాంగం ద్వారా పంచాయతీలకు గ్రామాలను అభివృద్ధి చేసుకునే అధికారాలు సంక్రమించాయి. అయితే అభివృద్ధి అనగానే గ్రామ పంచాయితీలు రోడ్లు భవనాలు ఇతర మౌలిక వసతులు కల్పించడమే అభివృద్ధికి గీటురాయిగా చూస్తుంటారు.ఇవి గ్రామాల అభివృద్ధికి ముఖ్యమే అయినా శాశ్వత అభివృద్ధి కి సూచికలు కావు. మానవ వనరుల అభివృద్ధి గ్రామ అభివృద్ధి లో భాగమే అని గుర్తించాలి. పౌరులందరు ఆరోగ్యంగా ఉండడం, ఆకలి లేని కుటుంబం, పౌష్టికాహార లోపం లేని పిల్లలు, బాల్య వివాహాలు జరగకుండా చూడడం,బాలకార్మికులు లేకుండా చూడడం బాలందరికీ నాణ్యమైన విద్యను అందించడం మొదలగు



అంశాలన్నీ దీర్ఘకాలిక అభివృద్ధి కి సూచికలు. ముందు తరాలు గౌరవప్రదమైన జీవనం గడపడానికి ఇవి తోడ్పడుతాయి.ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం మన గ్రామాలకు జరుగుతున్న ఎన్నికలను అర్థం చేసుకోవాలి. గ్రామంలోని బాలలందరికి వారి హక్కులను అందించినప్పుడే ప్రజాస్వామికరణ వైపు అడుగులు పడతాయని గుర్తించాలి.

రాజ్యాంగంలో 18 సంవత్సరాలలోపు వయసు బాలలకు కల్పించిన హక్కులను కాపాడడం గ్రామ పంచాయితీల కర్తవ్యంగా గుర్తించగలరు. మీ ఎన్నికల ప్రచారంలో బాలల హక్కులను కాపాడుతామని హామీ ఇవ్వగలరు. సర్పంచుగా వార్డు మెంబరుగా గెలిచిన గ్రామ పంచాయతీలలో గ్రామ సర్పంచ్ తమ వ గ్రామంలోని బాలలకు సంబంధించిన సంస్థల (పాఠశాలలు, అంగన్వాడి, ఆరోగ్య ఉప కేంద్రాలు) సిబ్బందితో సమీక్షా సమావేశాలు నిర్వహించాలి. ఈ సమావేశాలలో వచ్చిన సమస్యలు జాబితా చేసుకొని వాటి పరిష్కారం కోసం ప్రయత్నించాలి.

బాలకార్మికులను, బడి మానివేసిన పిల్లలను, బడికి ఐదు రోజుల కంటే ఎక్కువ రోజులు బడికి వెళ్లని పిల్లల జాబితాలు తయారు చేసి పిల్లలందరూ బడికి వెళ్ళేటట్లు ప్రణాళికలు వేయాలి. బాలకార్మిక రహిత పంచాయితిగా తీర్చిదిద్దాలి.పాఠశాల స్థాయిలో చేసిన పిల్లల స్థాయి నిర్ధారణ (బేస్ లైన్ సర్వే) పై సమీక్ష చేసి కనీస సామర్థ్యాలు లేని పిల్లలందరికీ పాఠశాల ఉపాధ్యాయులతో ఒక ప్రణాళికను సిద్ధం చేయాలి. గ్రామంలోని పిల్లలందరూ తరగతి వారి సామర్థ్యాలను అందుకునేలా చూడాలి.అర్హులైన పిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు, అనుబంధ పోషకాహారం అందేందుకు చర్యలు తీసుకోవాలి. పోషకాహార రహిత బాలల గ్రామంగా తీర్చిదిద్దాలి.బాలలందరికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి. ఆరోగ్య సేవలు అవసరమున్న బాలలకు ఆరోగ్య సేవలను అందించాలి. ఆరోగ్యకరమైన గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలి.

బాలికలు బాల్యవివాహాలకులోను కాకుండా ప్రతి బాలిక ఉన్నత చదువులు కొనసాగించేలా ప్రణాళికలు వేయాలి. అంగన్వాడీ కేంద్రాల సహకారంతో కిశోర బాలికల సంఘాలను పటిష్టం చేయాలి.

బాల్యవివాహల రహిత గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలి.షెడ్యూల్ జాతులకు, షెడ్యూల్ తెగలకు, మైనారిటీ వర్గాలకు, వికలాంగులకు,పేద వర్గాలకు ట్రాన్సజెండార్ పిల్లలకు చెందిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. సామాజిక న్యాయం అందించడంలో గ్రామ పంచాయతీ ముందు నిలవాలి.పిల్లల రక్షణ కోసం పొందుపరిచిన రాజ్యాంగ హక్కుల గురించి పునశ్చరణం చేసుకోవాలి. బాలలకు పోషకాహార భద్రత, గౌరవం, ఆనందంతో నిండిన బాల్యం అందించడం రాజీలేని అంశం. కావున గ్రామ పంచాయతీ జవాబుదారీతనంతో నమ్మకమైన, స్థలంగా మారాలి. బాల్యానికి భరోసా నివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ సమన్వయకర్త ఏ శివరాజు, సిఆర్పిఎఫ్ స్టేట్ కో కన్వీనర్ జంపాల వెంకటేశ్వర్లు, శ్యామసన్, లలిత, సైదులు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి

## - ఇంటింటి ప్రచారంలో కోగూరి కిష్టారెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం 10 డిసెంబర్ 2025 (విజన్ ఆంధ్ర ) : సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కోగూరి కిష్టారెడ్డి పోటీలో ఉన్నారు. బుధవారం నాడు తిప్పారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి కోగూరి కిష్టారెడ్డి మాట్లాడుతూ ఆశతో కాదు ఆశయంతో మీ ముందుకు వచ్చానని, నిస్వార్ధంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. తనను గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామంలో మిగిలి ఉన్న సిసి రోడ్లు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేస్తాననిపై తెలిపారు. గ్రామ ప్రజలందరూ ముఖ్యంగా యువత మహిళలు పార్టీలకతీతంగా కత్తెర గుర్తుపై ఓటు వేసి అలాగే, మా వార్డు మెంబర్ అభ్యర్థులకు వారికి కేటాయించిన గుర్తులపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐవిఎఫ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

## - ఘనంగా తోట మానస గణేష్ జన్మదిన వేడుకలు



గజ్వేల్, 10 డిసెంబర్ 2025 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద బుదవారం నాడు ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు తోట బిక్షపతి ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా యువజన అధ్యక్షులు ఎన్ సీ సంతోష్, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ లు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా తోట బిక్షపతి కోడలు మానస జన్మదినం సందర్భంగా అల్పాహారం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అనంతరం తోట మానస గణేష్ దంపతులను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్, అంతునూరి శివకుమార్, తోట వెంకటేష్, మర్యాల లింగం, నాగేంద్రం, దుబకుంట లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌లోకి వలసలు

పెన్ పహాడ్, డిసెంబర్ 10(విజన్ ఆంధ్ర) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు తెలిపారు. మంగళవారం ధర్మపురం గ్రామానికి చెందిన సుమారు 30 మంది వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగారావు కండువా కప్పి ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సుంకరి సుజాత గెలుపే లక్ష్యంగా, బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో పనిచేస్తామని నూతనంగా చేరిన నాయకులు పేర్కొన్నారు. గ్రామ శాఖ బోల్లీ కొండ మనోహర్, గుండు పెద్ద వెంకన్న, చిన్న వెంకన్న, పొడిశెట్టి జన్నయ్య, కోక హుస్సేన్, బొలికొండ సతీష్, బొలికొండ అనిల్, నెమ్మాది రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి... గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



పెన్ పహాడ్,డిసెంబర్ 10( విజన్ ఆంధ్ర) : మేఘ్య తండా గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి ఓటు వేస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి భూక్య రాజు నాయక్ అన్నారు. బుధవారం గ్రామంలో ఇంటింటికి తిరిగిఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనను ఆదరించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామంలో సమస్యలైనా విద్యుత్ దీపాలు, సిసి రోడ్లు, తదితర సమస్యలు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తారని ఆయన పేర్కొన్నారు. గ్రామ సర్పంచిగా బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తనతోపాటు తన ప్యానల్ లో ఉన్న వార్డు సభ్యుల అభ్యర్థులను కూడా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ నగేష్ నాయక్, అజ్మీర్ ప్రభాకర్, సుధాకర్, సురేష్, వినోద్, వీరన్న, అనిల్ కుమార్, నాగేందర్, మంగ్యా, మంగతా, బోడి, అశోక్, లక్ష్మణ్ నాయక్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

## - ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటా
## - కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి
## - ఇంటింటి ప్రచారంలో ఇండ్ల లలిత కనకయ్య



గజ్వేల్ నియోజకవర్గం, 10 డిసెంబర్ 2025 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఇండ్ల లలిత కనకయ్య పోటీలో ఉన్నారు. బుధవారం నాడు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ఇండ్ల లలిత కనకయ్య మాట్లాడుతూ ఆశతో కాదు ఆశయంతో మీ ముందుకు వచ్చానని, నిస్వార్ధంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. తనను గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామంలో మిగిలి ఉన్న సిసి రోడ్లు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేస్తాననిపై తెలిపారు. గ్రామ ప్రజలందరూ ముఖ్యంగా యువత మహిళలు పార్టీలకతీతంగా కత్తెర గుర్తుపై ఓటు వేసి అలాగే, మా వార్డు మెంబర్ అభ్యర్థులకు వారికి కేటాయించిన గుర్తులపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు, మహిళలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# లాకప్ డెత్ లకు ముగింపు పలకాలి..

## → నేర నివారణ చట్టాలు సామాన్యులకే కాదు.. పోలీసులు కూడా వర్తిస్తాయి..
## → పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

సూర్యాపేట డిసెంబర్ 10:(విజన్ ఆంధ్ర) : సూర్యాపేట జిల్లా కేంద్రంలో బాలాజీ గ్రాండ్ హోటల్ బ్రాకెట్ హాల్లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కమిటీ యాతాకుల రాజన్న మాదిగ అధ్యక్షతన బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆత్మగౌరవ అస్తిత్వ పోరాటాల యోధుడు సామాజిక పరివర్తకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో అదే సమయంలో దేశంలో జరుగుతున్న లాకప్ డెత్ లకు ముగింపు పలకాలి. లాకప్ డెత్ లో నిందితులను అనబడుతున్న పోలీసులు పోలీసు అధికారులు వాళ్ళు ఏ కులమైనా వాళ్ళు ఏ మతమైనా వాళ్ళు ఏ ప్రాంతమైన వాళ్ళ పట్ల కఠినంగా వ్యవహరించాలి నేర నివారణ చట్టాలు సామాన్యులకే కాదు ఆ చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసులు కూడా వర్తిస్తాయి. సామాన్యులకు నేరాలు చేస్తే ఒక రకమైన చట్టం పోలీసులకు నేరాలు చేస్తే మరో రకమైన చట్టం మన రాజ్యాంగంలో లేవు అయితే ఈ లాక్ అప్ డెత్ లకు కారకుల అనబడుతున్న పోలీసులు పోలీసు అధికారులకు ఎక్కడ వాళ్లను 90శాతం అరెస్టోకి తీసుకోవట్లేదు 1శాతం కూడా వాళ్లకు శిక్షలు పడటం లేదు సామాన్యులకు చట్టాల మీద అవగాహన ఉండదు.వాళ్లు తెలిసో తెలియకో నేరాలకు పాల్పడితే 100 కు100 శాతం వాళ్లు ఏ నేరాలు పాల్పడ్డారో ఆ నేరాల కింద వాళ్ళు నిందితులగా అరెస్ట్ అవుతున్నారు. అదే సమయంలో మినిమం 30 నుంచి 40% వాళ్లకు శిక్షలు కూడా పడుతున్నాయి.కానీ ఇక్కడ లాకప్ డెత్ కు కారకులైన అందుకు లాక్ అప్ డెత్ కు ఇవాళ కోదాడలో జరిగిన కర్ల రాజేష్ పరిస్థితి స్పష్టంగా అర్థం పడుతుంది చూడండి కర్ల రాజేష్ మీద వాస్తవానికి ఆయనకు పోలీసుల విచారణ తేలిన కూడా ప్రత్యక్షంగా నేరానికి సంబంధం లేకపోయినా ఈ ఘాతుకానికి పాటుపడ్డ పోలీసుల మీద ఎలాంటి చర్యలు లేవు. నేటికీ సూర్యాపేట జిల్లా ఎస్పీ ప్రజలకు మంచి చేస్తున్నమని తానా అనుకోవడం కాదు ప్రజలు చెప్పాలి ఒక దళితుడు పోలీసుల చేత చంపబడ్డడని అనేక ఆధారాలు ఉన్న నేటి వరకు ఆ నిందితుల పైన ఎలాంటి చర్యలు లేవు. పైగా తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేనటువంటి పోలీసు 30 యాక్ట్ ని సూర్యాపేట జిల్లాలోని ఎందుకు అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ దానికి సమాధానం చెప్పాలి. ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్న ప్రజలకు సమాధానం చెప్పే స్థానంలో



మీరు ఉన్నారు అందుకు అభాగ్యుడైన ఎలాంటి నేరం చేయని కర్ల రాజేష్ ని కొట్టి చంపింది పోలీసు లేనని అనేక ఆధారాలు ఉన్నాయి. ఇప్పటికైనా చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఒక కోదాడ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగానే కాదు దీన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న లాకప్ దత్తుల పైన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాదిగ లాయర్ల ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జయకర్ మాదిగ,వీరదాసు వెంకటరత్నం మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, ఎర్ర వీరస్వామి మాదిగ, బకరం శ్రీనివాస్ మాదిగ, చింత వినయ్, నల్ల చంద్ర స్వామి మాదిగ, బోడ శ్రీరాములు మాదిగ ,రాగల్ల ఉపేందర్ మాదిగ, బొజ్జ సైదులు మాదిగ, బొజ్జ దేవయ్య, దైద శ్రీను, సిరుపంగి లింగస్వామి, వల్దాస్ జానీ మాదిగ,వల్దాస్ శ్రీను , చెరుకుపల్లి కిరణ్ ,సతీష, ములుగురి రాజు, మోహన్ మొండి కత్తి మనోజ్, పనికర గణేష్ ధర్మారపు శ్రీనివాస్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటా



**- గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా**

**- ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి**

**- సర్పంచ్ అభ్యర్థి దమ్మక్కపల్లి కరుణాకర్**

గజ్వేల్ నియోజకవర్గం 10 డిసెంబర్ 2025 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం మంగోల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా దమ్మక్కపల్లి కరుణాకర్ పోటీలో ఉన్నారు. బుధవారం నాడు మంగోల్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి దమ్మక్కపల్లి కరుణాకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. తనను గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామంలోని పలు వీధులలో సిసి రోడ్లు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేస్తాననిపై తెలిపారు. గ్రామ ప్రజలందరూ ముఖ్యంగా యువత మహిళలు పార్టీలకతీతంగా ఉంగరం గుర్తుపై ఓటు వేసి అలాగే, మా వార్డు మెంబర్ అభ్యర్థులకు వారికి కేటాయించిన గుర్తులపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని కోరారు. అనంతరం మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దమ్మక్కపల్లి కరుణాకర్ మంచి మనిషి అని, గ్రామం మీద ప్రేమ ఉన్న వ్యక్తి అని, కష్టపడే తత్వం ఉన్న మనిషి అని ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై స్పందించే వ్యక్తి అని అన్నారు. గ్రామ ప్రజలందరూ వారికి కేటాయించిన ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రుద్రారం నర్సింహారెడ్డి, మల్లయ్య, నర్సారెడ్డి, సత్తిరెడ్డి, నాగరాజు గౌడ్, కర్ణాకర్ గౌడ్, కిషన్ గౌడ్, రవీందర్, అశోక్ రెడ్డ్, దాసరి శ్రీను, అశోక్, గొల్లపల్లి స్వామి గౌడ్, దాసరి కిషన్, భాను ప్రసాద్, నర్సింలు, కొండపాక నీలయ్య, నవీన్ రెడ్డి, వంక నగేష్, జాల యాదగిరి, దినేష్ రెడ్డి, సతీశ్ రెడ్డ్, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించిన సీపీ సాయి చైతన్య..



బోధన్, డిసెంబర్ (విజన్ ఆంధ్ర) : గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికలు నిర్వహించే బోధన్ డివిజన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షించారు. బుధవారం బోధన్ మండలంలోని సాలూరా డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను, మండలంలోని జాడి జమాల్‌పూర్, సాలూరా పోలింగ్ కేంద్రాలను సందర్శించి కౌంటింగ్ సన్నాహాలు ఎలా జరుగుతున్నాయో పరిశీలించారు. పోలింగ్ బూతులకు సంబంధించిన అధికారులతో మాట్లాడుతూ మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసిందని అన్నారు. ఎన్నికల సమయంలో పాటించాల్సిన భద్రతా చర్యలు, ప్రజా శాంతిభద్రతల పరిరక్షణపై సిబ్బందికి సూచనలు చేశారు. అధిక ప్రాధాన్యత గల, సున్నిత పోలింగ్ స్టేషన్లలో అదనపు సిబ్బందిని నియమించిన నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహారించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో 163 బిఎన్ ఎన్ఎస్ అమలులో ఉన్నందున, నలుగురికి మించి వ్యక్తులు ఉండకుండా కఠినంగా పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి వెనుకంజ ఉండకూడదని ఆదేశించారు. ప్రజలు ధైర్యంగా, భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సిబ్బంది మర్యాదపూర్వకంగా,అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు నిరభ్యంతరంగా ఓటు వేయాలని తెలిపారు. ఆయన వెంట బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ ఎస్.హెచ్.ఓ. వెంకట్ నారాయణ, రూరల్ ఎస్.ఐ మచ్చేందేర్ రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.

# భవిష్యత్ తరాలకు బాటలు వేసే ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి

**- విద్య వైద్యం ఉపాధి అవకాశాలపై దూరదృష్టితో రేవంత్ రెడ్డికి విజన్ ఉంది..**

**- సిపిఐ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి..**

చిగురుమామిడి,డిసెంబర్10 (విజన్ ఆంధ్ర) : మండలంలోని సిపిఐ మండల కార్యాలయంలో సిపిఐ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి విలేకరుల సమావేశం జరిగింది.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడుస్తుందని,రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం సిపిఐ మొదటి నుంచి పోరాడుతుందని, సమగ్ర అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలోని వనరులన్నింటినీ ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని వాటిని ప్రజల కోసం ఉపయోగించాల్సిన అవసరం ఉందని,తెలంగాణలో మొదటి నుంచి భూ సమస్య ఉన్నదని పేర్కొన్నారు.రైజింగ్ తెలంగాణ 2047 గ్లోబల్ సమ్మిట్ లో స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని విషయాలను పొందుపరిచారని,జల్ జంగల్ జమీన్ కొమరం భీం ప్రస్తావన చేయడం,భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఆ పోరాటంలో వేలాదిమంది అమరత్వం పొందారని ఆయన మాటల్లో చెప్పడం గత పరిపాలకులలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఇలా మాట్లాడలేదని, సామాజిక అంశాలపై ఆయన లోతుగా అధ్యయనం చేశారని, విద్య వైద్యంపై సంపూర్ణ అవగాహన కలిగి భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలిచేందుకు గ్లోబల్ సమ్మిట్ ఉండాలని ముందు చూపుతో వ్యవహరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నామన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం మూలంగా కేంద్రం నుండి రావాల్సిన నిధులు విడుదల కాలేదని,దాదాపుగా 4 వేల కోట్ల రూపాయలు కేంద్రం నుండి రావాలని,వాటిని తెప్పించుకోవలసిన అవసరం ఉందని,కొంత ఆలస్యంగా నైనా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తుందని,ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఐ బలపర్చిన సర్పంచ్,వార్డు సభ్యులను గెలిపించాల్సిన అవసరం ఉందని, 73 వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేసి గ్రామసీమల అభివృద్ధి కి కృషి చేయాల్సిన అవసరం ఉందని వెంకటరెడ్డి అన్నారు.విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి,జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్,గూడెం లక్ష్మి,జిల్లా కౌన్సిల్ సభ్యులు తెరాల సత్యనారాయణ,మండల నాయకులు అనువోజు జనార్ధన్,అల్లేపు జంపయ్య, మహిళా సమాఖ్య నాయకురాలు రాకం అంజవ్వ,కేతవ్వ,సౌందర్య,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా సాగేందుకు పోలీసు భారీ భద్రత ఏర్పాట్లు

**- ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి.**

**- ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.**

**- ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు.**

**- శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా నాయకులు సహకరించాలి.**

**- శంషాబాద్ డిసిపి యం. రాజేష్.**

నందిగామ:డిసెంబర్ 10(విజన్ ఆంధ్ర న్యూస్): నేడు (గురువారం)జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటుకు బుధవారం నందిగామ సీఐ పి.ప్రసాద్ ఆధ్వర్యంలో నందిగామ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ డీసీపీ యం.రాజేష్ ముఖ్యఅతిథులుగా పాల్గొని పోలింగ్ కేంద్రాలవద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. మండలంలోని మొత్తం 19 పంచాయతీల్లోని పోలింగ్ కేంద్రాలవద్ద ఒక్క ఏసీపీ,2 సిఐలు,10 మంది ఎస్ఐలు,మొత్తం పోలీస్ సిభంది 200 మందితో భారీ బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఓటర్లు ధైర్యంగా తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు ఎవరైనా ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో పోలిక్ కేంద్రాల వద్ద ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహారిస్తే సహించేది లేదని, నాయకులందరూ పోలీసులకు సహకరించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ గంగారాం,నందిగామ సీ ఐ ప్రసాద్,సిఐ లు,ఎస్ఐ లు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

## మీర్జాపూర్ సర్పంచ్ బరిలో గడ్డం సమ్మయ్య



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర డిసెంబర్ 10 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామ సర్పంచ్ గా మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఆశీస్సులతో బిఆర్ఎస్ అభ్యర్థిగా గడ్డం సమ్మయ్య బరిలో నిల్చున్నారు.ఈ సందర్భంగా గడ్డం సమ్మయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థిగా సర్పంచ్ గా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామములో జిల్లలగడ్డ నుండి మీర్జాపూర్ గ్రామంలోకి రోడ్డు నిర్మాణం మరియు గ్రామంలో అర్హులైనవారికి నవివిధ పింఛన్లు,ప్రభుత్వ ఇండ్లు, రేషన్ కార్డులు ఇప్పిస్తానన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులచే గ్రామంలోని ప్రతి వార్డులో సీసీ రోడ్లు,అభివృద్ధి పనులు చేయిస్తానన్నారు.ప్రతి వార్డులో డ్రైనేజిలు సీసీ కెమెరాలు,స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయిస్తానన్నారు.గ్రామంలో ఏలాంటి అవినీతికి పాల్పడకుండా గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానన్నారు.ప్రభుత్వ అధికారులతొ మాట్లాడి ప్రజల యొక్క ప్రతి సమస్యను పరిష్కరిస్త నన్నారు.గ్రామంలో నిరుద్యోగులకు సహకారంతో ప్రవేట్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా భారీ మెజార్టీతొ సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.

## మీ సేవ ఆపరేటర్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం...

బోధన్, డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర) : మీసేవ బోధన్ మండల ఆపరేటర్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవమయింది. అధ్యక్షులుగా రవీందర్, ఉపాధ్యక్షులుగా ఫహీం అహ్మద్, ప్రధాన కార్యదర్శి అయాజుద్దీన్, కోశాధికారిగా సుజాత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీకాంత్, కన్వీనర్ గా ప్రసాద్ అడ్వైజర్లుగా నసీమ్ ఇంతియాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రతినిధులను సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.



# మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తా

## : డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు




కోదాడ, డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర): సమాజంలో మానవ హక్కులకు భంగం కలిగితే, హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని తెలంగాణ పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం కోదాడ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి పౌరుడు నైతిక విలువల తో జీవించి మానవ హక్కుల రక్షణలో భాగస్వామి కావాల్సిన అవసరం ఉంది. అప్పుడే సమాజంలో ప్రతి పౌరుడు తమ హక్కులను స్వేచ్ఛగా పొందగలరు. విద్య హక్కు కోసం పిల్లలు ఎదురు చూస్తున్నారు, భద్రత కోసం మహిళలు పోరాడుతున్నారు, సమాన అవకాశాలు, న్యాయం కోసం ఎన్నో కుటుంబాలు ఇంకా ఎదురుచూస్తున్నాయని అన్నారు. ఇండియన్ జస్టిస్ రిపోర్టు 2024 ప్రకారం దేశంలోనే తెలంగాణ రాష్ట్రం పోలిసింగ్ వ్యవస్థలో నంబర్ వన్ స్థానంలో నిలవడం ఇక్కడి పోలీసుల పనితీరుకు నిదర్శనం అన్నారు. రాబోయే రోజుల్లో శాంతి భద్రతల విషయంలో తెలంగాణ పోలీసులు మరింత సమగ్రవంతంగా పనిచేసి రాష్ట్రానికి పేరు తీసుకురావాలి అన్నారు. పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్గా నా విధులు సమగ్రంగా నిర్వహించి పోలీసు వ్యవస్థలో పెను మార్పులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం సమాచార హక్కు వికాస సమితి అధ్యక్షుడు యర్రమాద కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ గా డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లును ప్రభుత్వం నియమించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో వికాస సమితి జిల్లా అధ్యక్షులు శివ, సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, సైదులు, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.




## శుభ్రంగా లేని బార్ మరియు రెస్టారెంట్‌లపై మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరిమానా

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర డిసెంబర్ 10 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కమిషనర్ ఆదేశాల మేరకు సానిటరీ ఇన్స్పెక్టర్ బాలఎల్లం ఆధ్వర్యంలోపట్టణంలోని బార్ అండ్ రెస్టారెంట్లలో శుభ్రంగా లేని వాటిపై సింగల్ యూస్ ప్లాస్టిక్ పై మరియు ఫుట్పాత్ లపై ఉన్న షాపులకు ఈ క్రింది విధంగా జరిమానా విధించడం జరిగిందని తెలిపారు జగదాంబ రెస్టారెంట్ అండ్ బార్ వేయి రూపాయలు, రోహన్ బార్ వేయి రూపాయలు,బాలాజీ హొటల్స్ ఐదు వందలు,జిలేబి షాప్ ఐదు వందలు,సాగర్ పాన్ షాప్ రెండు వందలు,రెడ్డి ఎలక్ట్రికల్స్ ఐదు వందలు, లక్ష్మీకాంత్ బార్ అండ్ రెస్టారెంట్ ఐదు వందలు, రేణుక బార్ అండ్ రెస్టారెంట్ మూడు వేలు రూపాయలు ఇట్టి రైడింగ్ లో పర్యావరణ అధికారి రవికుమార్,జవాన్ సారయ్య, బిల్ కలెక్టర్ సతీష్, టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్‌కు గెలుపు కట్టబెట్టాలి

## – గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

- **గణపవరంలో సర్పంచ్ అభ్యర్థి జానమ్మ బుచ్చాలకు ప్రజా మద్దతు రోజు రోజు కు పెరుగుతోంది.**
- **గ్రామంలో ఇంటింటికి పరిచయం ఉన్న వ్యక్తి పెడమర్తి జానమ్మ బుచ్చలు తన మంచితనంతో అందరిని ఆప్యాయంగా పలకరించే వ్యక్తిగా గుర్తింపు ఉన్నది.**
- **గణపవరంలో ఎగురేది కాంగ్రెస్ జెండా అని గ్రామ ప్రజలు ధీమా వ్యక్త పరిచారు.**



కోదాడ, డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర): గ్రామాభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలంటే కాంగ్రెస్ పార్టీకి విజయం తప్పనిసరిగా అవసరమని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఈర్ల సీతారామరెడ్డి అన్నారు. బుధవారం కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో పార్టీ సర్పంచ్ అభ్యర్థి పిడమర్తి జానమ్మ బుచ్చాలుకు మద్దతుగా నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు.గ్రామంలో అనేక సమస్యలు పరిష్కారానికి ఎదురుచూస్తున్నాయని, వాటిని సత్వరం తీర్చగలిగేది కాంగ్రెస్ నాయకత్వమేనని రుజువైందని ఆయన పేర్కొన్నారు. “జన సమస్యలపై కాంగ్రెస్‌కు నిలకడైన పట్టుంది. ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పన, గ్రామాభివృద్ధి ఇవన్నీ కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమవుతాయి” అని తెలిపారు. పార్టీ అభ్యర్థి జానమ్మ బుచ్చాలు సాధువృత్తి కలిగిన నాయకురాలని, గ్రామంలో అండగా నిలబడే వ్యక్తి కావడంతో ఆమెను భారీ మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత గ్రామస్తులపై ఉందని సీతారామరెడ్డి అన్నారు.ప్రచారంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి విస్తృత స్థాయిలో మద్దతు లభిస్తోందని పార్టీ నాయకులు తెలిపారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

మేడిపల్లి / భీమారం, డిసెంబర్ 10 ( విజన్ ఆంధ్ర ) : జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలాల్లో మొదటి విడత 11వ తేదీన జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, పోలింగ్ కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు, సిబ్బంది బాధ్యతల పంపిణీ, లాజిస్టిక్స్ ఎన్నికల మెటీరియల్ ను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జెడ్పీ సీఈవో గౌతంరెడ్డి, కోరుట్ల మెట్ పల్లి ఆర్డీవోలు జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, ఎంపీడీవో, ఎమ్మార్వో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థుల రాజనీతి..!

### ప్రజలను మభ్యపెట్టేల ఆశ గాళాలు..!

### ధనం, మందు, విందు, చందు, హామీలు, బహుమానం



మహాదేవపూర్ డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం స్థానిక గ్రామాల్లోని సర్పంచ్ వార్డ్ మెంబర్ ఎన్నికల హడావిడి మొదలైంది. నామినేషన్ ప్రక్రియ ముగిసిన తదనంతరం స్థానిక సర్పంచ్ వార్డ్ మెంబర్ అభ్యర్థుల గుర్తులు రావడంతో ప్రచారం హొరాహొరీగా కొనసాగుతుంది ఐదు రోజులే ఉండడంతో ప్రజల్లో ఎక్కడ లేని ఆశలు లేపుతూ స్థానిక ఎన్నికల్లో హామీలు ఇస్తూ అభ్యర్థులు రాజనీతి తంత్రాన్ని ప్రదర్శిస్తున్నారని స్థానిక ప్రజల్లో ప్రచారం జోరుగా కొనసాగుతుంది.

కొన్ని స్థానిక గ్రామాల నుండి 2 లేదా 5 నామినేషన్ అభ్యర్థులు సర్పంచ్ స్థానాలకు పోటీ చేస్తున్నారు అదేకాక వార్డ్ మెంబర్లు కొన్ని ఏకగ్రీవం కాగా మరి కొన్ని ఒక వార్డు మీద 2 లేదా 4 అభ్యర్థులు పోటీ చేస్తున్నారు మహాదేవపూర్ మండల్ పలు గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు అంబటిపల్లి 3, అన్నారం 4, బెగులూర్ 3, బొమ్మా పూర్ 2, బ్రాహ్మణపల్లి 4, చంద్రుపల్లి 3, ఎడపల్లి 3, ఎలకేశ్వరం 2, ఎనకాపల్లి 2, కాళేశ్వరం 4, కుదురుపల్లి 3, మద్దులపల్లి 3, మహాదేవపూర్ 5, మెట్ పల్లి 2, పలుగుల 3, పెద్దంపేట 3, రాపల్లి కోట 2, సూరారం 5, అభ్యర్థులు హొరా హొరీగా పోటీలో సిద్ధం అయి ప్రచారం చేస్తున్నారు ఎవరు గెలుస్తారో అన ప్రశ్న స్థానికుల్లో ఉత్కంఠంగా మారింది.

ప్రజలను మభ్యపెట్టేల ఆశ గాళాలు..!

ధనం, మందు, విందు, చందు, హామీలు బహుమానం .!

ఐదు రోజుల ప్రచారం ఉండడంతో కొందరు స్థానిక అభ్యర్థులు ఎన్నికల్లో ఏ రాజనీతి తంత్రాన్ని ఉపయోగిస్తే ప్రజలను ఆకట్టుకుంటాము అని కొందరు ఉంటే ప్రత్యర్థులు దానికి మించిన ఎత్తులు వేస్తారని స్థానికులు ఆరోపణలు వస్తున్నాయి అమ్మ అయ్యా చెల్లి అంటూ వచ్చి వందల హామీలు ఇచ్చి ఎ హామీ నెరవేర్చకపోయినా నాది బాధ్యత అని ఐదేళ్లు మీపై పెత్తనం చేసి మిమ్మల్ని బానిసగా చేస్తారు హామీలు ఇచ్చే వారిని కాదు హామీలు నెరవేర్చే వారిని ఎన్నుకోవాలి నేటి యువతకు అవకాశం ఇవ్వండి నేటి యువతకు భవిష్యత్తు చూడండి..! ఈ స్థానిక ఎన్నికల్లో ప్రజలని యువతను మందు, విందు, చందు, ధనం, బహుమానం చూపి ఆకట్టుకుంటారని అవకాశం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు దానికి ఎవరు బానిస కాకుండా రాజ్యాంగం మీకు ఇచ్చిన ఓటుని మీ గ్రామ అభివృద్ధి దిశగా నడిపే వారికి మాత్రమే ఓటు వినియోగించి మీ భవిష్యత్తును మీరే కాపాడుకోవాలి, ఐదేళ్ల పరిపాలన మీ చేతిలో..!

# హైదరాబాద్లో ఉన్న అగ్రస్థాయి స్టార్ట్-అప్స్‌లో గూగుల్ ఒకటి



2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. గత 20 ఏళ్ల క్రితం ప్రారంభించిన అనేక స్టార్ట్ అప్స్ నేడు బిలియన్ల డాలర్ల కంపెనీలుగా ఎదిగాయి. గూగుల్, ఆపిల్, అమెజాన్, టెస్లా, ఫేస్బుక్ ఇలాంటి గొప్ప ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి.

గత 25 సంవత్సరాల్లో సాఫ్ట్వేర్ సర్వీసెస్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో. హైదరాబాద్లో చాలా స్టార్ట్-అప్స్ పెద్ద కంపెనీలుగా ఎదిగాయి.

తెలంగాణ రైజింగ్ విజన్ స్టార్ట్-అప్స్ కోసం మీ ప్రణాళికలు ఏంటని అడిగితే... స్టార్ట్ అప్ ని ఫుట్బాల్ ఆటతో పోల్చుతా.

నేను ఆ ఆట ఆడతాను. ఫుట్బాల్లో సమిష్టి కృషి అవసరం.

పట్టుదలతో సాధన చేయాలి. ఇది టీమ్ వర్క్ కానీ చివరకు గెలుపు చాలా ముఖ్యం. స్టార్ట్ -అప్స్ కూడా అదే విధంగా ఉండాలి.

ఈ రోజు నుంచి హైదరాబాద్ ప్రోడక్ట్ బేస్డ్ స్టార్ట్ - అప్స్, ఇన్నోవేటివ్ స్టార్ట్-అప్స్, ఐపీ ఇంటెన్సివ్ స్టార్ట్ - అప్స్ వీటి పైనే దృష్టి పెట్టాలి.

హైదరాబాద్ కేవలం స్టార్ట్ అప్ హబ్ గా ఎదగడమే కాదు. ఆ కంపెనీలు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని కోరుకుంటున్నా

హైదరాబాద్ నుంచి కనీసం 100 స్టార్టప్ లు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నా. అంటే కనీసం 1 బిలియన్ డాలర్ల విలువ కలిగిన కంపెనీలుగా ఎదగాలి. 2034 నాటికి వాటిల్లో కనీసం 10 సూపర్ యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలి. అందుకోసం రాష్ట్రంలో ఒక మంచి ఎకోసిస్టమ్ను సృష్టించాలనుకుంటున్నాం తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ మీకు అవసరమైన సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాయి. స్టార్టప్ ల కోసం మా ప్రభుత్వం రూ. 1000 కోట్లతో స్టార్ట్ అప్ ఫండ్ ఏర్పాటు చేస్తుంది. ఆ ఫండ్స్ ను వినియోగించుకోండి. తద్వారా స్టార్ట్ అప్ లు గూగుల్ స్థాయిలో లేదా 1 బిలియన్ డాలర్ల కంపెనీగా ఎదగాలని కోరుకుంటున్నాం.



## జేఎన్టీయూ యూనివర్సిటీ హైదరాబాద్ టేబుల్ టెన్నిస్ పురుషుల జట్టు ఎంపిక

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) డిసెంబర్ 10: జేఎన్టీయూ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలోని టేబుల్ టెన్నిస్ పురుషుల జట్టు ఎంపిక ప్రక్రియ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సెలెక్షన్ ట్రాయల్స్ సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ఎన్ఎస్ దిలీప్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నల్లగొండ అశోక్ యొక్క ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ప్రొఫెసర్ దిలీప్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల తోపాటు చదువు మరియు తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని జీవితంలో ఇతరులకు మంచి చేయాలని ఉన్నత స్థాయికి ఎదగాలని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు, ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు అమిత్ యూనివర్సిటీ చెన్నైలోని డిసెంబర్ 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగే సౌత్ జోన్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ లో పాల్గొన నున్న ట్లు దిలీప్ తెలిపారు ఈ యొక్క సెలక్షన్ ట్రాయల్స్ లో వివిధ కళాశాల నుండి సీనియర్ క్రీడాకారులు మరియు ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొనడం జరిగింది.

### విద్యార్థుల అభిప్రాయాలు, సూచనల కోసం

# ప్రత్యేక క్యూఆర్ కోడ్ విడుదల

ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తున్నానని అంటే ఎందుకంత ధైర్యం చేస్తున్నావని నన్ను కొంతమంది అడిగారు

ఉస్మానియా యూనివర్సిటీకి రావాలంటే కావాల్సింది ధైర్యం కాదు.. అభిమానం.

గుండెల నిండా అభిమానాన్ని నింపుకుని యూనివర్సిటీకి అభివృద్ధికి బాటలు వేసేందుకు ఇక్కడికి వచ్చా..

ఉస్మానియా యూనివర్సిటీని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఇక్కడికి వచ్చా

తెలంగాణ గడ్డకు ఒక చైతన్యం, పౌరుషం ఉంది . ఆ చైతన్యం, పౌరుషానికి చదువుతో పనిలేదు . ఆధిపత్యం చెలాయించాలని చూసిన ప్రతీసారి తెలంగాణలో తిరుగుబాటు మొదలైంది

కొమురం భీమ్ నుంచి సాయుధ రైతాంగ పోరాటం, తెలంగాణ ఉద్యమం వరకు ఆధిపత్యంపై పోరాటం కొనసాగింది. మన సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలంటే తెలంగాణ సాధనతోనే

జరుగుతుందని ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు నడుం బిగించారు. పీవీ నర్సింహా రావు, జైపాల్ రెడ్డి, జార్జ్ రెడ్డి, గద్దర్ లాంటి గొప్ప వ్యక్తులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది . మలి దశ తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ ముందు భాగాన నిలిచింది. తెలంగాణ వస్తే మా తమ్ముల్లు ఎవరి ఆస్తులు అడగలేదు, ఫామ్ హౌస్ అడగలేదు. మా తమ్ముల్లు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు మాత్రమే అడిగారు. ప్రజా ప్రభుత్వంలో స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అందిస్తున్నాం . పదేళ్లుగా ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేయాలని ప్రయత్నం చేశారు . రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడని అంటున్నారు

అవును.. నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నా..

నేనేం గుంటూరులో చదువుకోలేదు.. నాకు గూడుపుఠానీ తెలియదు

నాకు విదేశీ భాష రాకపోవచ్చు.. కానీ నాకు పేదవాడి మనసు చదవడం వచ్చు.. పేదలకు సంక్షేమం అందేలా పరిపాలన చేయడం వచ్చు , పేదలకు, నిస్సహాయులకు సహాయం అందించడమే ప్రభుత్వ ఉద్దేశం చేతనైతే ఆర్ట్స్ కాలేజీకి రమ్మని ఒకాయన గతంలో సవాల్



విసిరాడు నాకేం ఫామ్ హౌసులు లేవు.. నేనేం ప్రజల సొమ్ము దోచుకోలేదు . బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆశీర్వదిస్తే ముఖ్యమంత్రిగా మీ ముందు నిలబడ్డా , చరిత్ర గుర్తుంచుకునేలా పరిపాలన ఉండాలన్నదే నా ఆకాంక్ష

రెండేళ్లల్లో మీరేం చేశారని కొందరు అడుగుతున్నారు

జయ జయహే తెలంగాణ గీతాన్ని తొక్కిపెడితే రాష్ట్ర గీతంగా గుర్తించాం . పదేళ్లు తెలంగాణ తల్లి ఎట్లుంటదో అధికారికంగా గుర్తించలేదు .బహుజనుల తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకుని జాతికి అంకితం చేసుకున్నాం .ఎస్సీ వర్గీకరణ చేసి అమలు చేసి సామాజిక న్యాయం చేశాం .బీసీల లెక్క తేల్చేందుకు కులగణన చేశాం

కేంద్ర ప్రభుత్వం జనగణనతో కులగణన చేపట్టే పరిస్థితులు కల్పించాం

ప్రభుత్వం దగ్గర పంచడానికి భూములు లేవు.. ఉన్నది ఉన్నట్టు చెబితే మమ్మల్ని విమర్శిస్తున్నారు . వాళ్లను నేను ఒక్కటే అడగదలచుకున్నా

వందల ఎకరాల్లో ఫామ్ హౌసులు కట్టుకున్నోళ్లు పదేళ్లలో దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదు. భూమి లేకపోవడం పేదరికం కావచ్చు .. కానీ చదువు లేకపోవడం వెనుకబాటుతనం, విద్య ఒక్కటే వెనకబాటుతనం లేకుండా చేయగలుగుతుంది

ఇప్పుడు విద్య అందుబాటులో ఉంది.. కానీ నాణ్యమైన విద్య కావాలి

అందుకే అందరికీ నాణ్యమైన విద్య అందించాలని ప్రభుత్వం సంకల్పించింది . విద్య ఒక్కటే మన తలరాతలు మారుస్తుంది.. జీవితాల్లో వెలుగులు నింపుతుంది

కులవివక్షను రూపి కులం అడ్డుగోడలను తొలగించేందుకే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం

యువత నైపుణ్యాన్ని పెంపొందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం

ఆనంద్ మహీంద్రా చైర్ పర్సన్ గా, గొప్ప వ్యక్తులను డైరెక్టర్లుగా నియమించి మీకు స్ఫూర్తిని కలిగించే ప్రయత్నం చేశాం

2036 ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకున్నాం

గొప్ప గొప్ప వ్యక్తులను బోర్డ్ డైరెక్టర్లుగా నియమించి మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు ప్రణాళికలు వేస్తున్నాం

డబ్బులు ఉన్నవాళ్లు అంతర్జాతీయ యూనివర్సిటీల్లో చదువుకుంటారు పేదలకు ఏదైనా చేయాలనేదే నా తపన

అందుకే రూ. 1000 కోట్లతో ఉస్మానియా యూనివర్సిటీని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని సంకల్పించాం

తెలంగాణకు పట్టిన చీడ, పీడను ఎలా వదిలించాలో నాకు బాగా తెలుసు , ఇంగ్లీషు భాష ఒక కమ్యూనికేషన్ మాత్రమే.. అది నాలెడ్జ్ కాదు .మనకు నాలెడ్జ్, కమిట్ మెంట్ ఉంటే ఏదైనా సాధించవచ్చు

యూనివర్సిటీలో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ భర్తీకి కమిటీ వేశాం

ఇందులో ఎలాంటి పొలిటికల్ ఆబ్లిగేషన్ లేదు

పిల్లల భవిష్యత్ ను చెడగొట్టే అధికారం ఎవరికీ లేదు

ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణకు గుండెకాయ

పిల్లల భవిష్యత్ ను ఉన్నతంగా తీర్చిదిద్దే కమిట్ మెంట్ ఉన్న వారిని నియమించుకొండి

విద్యార్థులు రాజకీయ పార్టీల ఉచ్చులో పడకండి%

నిబద్ధతతో నిరంతరం కష్టపడండి.. తప్పకుండా ఫలితం వస్తుంది

మీరంతా డాక్టర్లు, లాయర్లు, ఉన్నతాధికారులు కావాలి

యూనివర్సిటీ నుంచి నాయకులై రాష్ట్రాన్ని పరిపాలించాలని కోరుకుంటున్నా.



## తొగర్రాయిలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే

### - నాయకుడు మదనమోహన్‌రావు

కోదాడ, డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర): కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో కాంగ్రెస్ పక్షాన ఏకగ్రీవంగా వాతావరణం మారిందని పార్టీ నాయకుడు మదనమోహన్రావు అన్నారు. బుధవారం గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి లిక్కీ గురవమ్మ వెంకటయ్య ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమని స్థానిక ప్రజల నుంచి వస్తున్న స్పందన ఉత్సాహాన్నిచేస్తోందని వ్యాఖ్యానించారు. ప్రతీ ఇంటిని సందర్శిస్తూ అభ్యర్థి ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను వివరించారని తెలిపారు. తొగర్రాయి గ్రామంలో కాంగ్రెస్ పక్షాన గాలి మారిందని, ప్రజలు అభివృద్ధి వైపు మొగ్గుచూపుతున్నారని ఆయన నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కన్నబోయిన వెంకన్న, తూముల ఏడుకొండలు, పోతురాజు నరసయ్య, మిర్యాల అంజయ్య, పూసపాటి వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పులి సులోచన రావు, బాల బోయిన ధనమూర్తి, బాలబోయిన వేలాద్రి, కనక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో

## దుప్పట్లు పంపిణీ

### -చలికి వణుకుతున్న పేదలకు దుప్పట్లు పంపిణీ.

కోదాడ, డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర): సామాజిక సేవా కార్యక్రమాల్లో విశ్రాంత ఉద్యోగులు ఎల్లవేళలా ముందుంటారని అ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావేళ్ల సీతారామయ్య అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని పలు ప్రాంతాల్లో చలికి వణుకుతున్న నిరుపేదలకు, బిక్షాటన చేసే వారికి కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనెపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఉద్యోగ విరమణ తర్వాత కూడా సమాజానికి ఏదో ఒక రూపంలో ఉపయోగపడాలనే సంకల్పంతోనే ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా తీవ్రమైన చలికి వణుకుతున్న నిరుపేదలు, అనాథలను గుర్తించి, వారికి తక్షణ సహాయం అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. విశ్రాంత ఉద్యోగులు ఎల్లవేళలా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, బొల్లు రాంబాబు, తిరుపతమ్మ, హాజీ నాయక్,శివాజీ, వీరబాబు, రఘువర ప్రసాద్, వీరారెడ్డి, అహ్మద్, భ్రమరాంబ, విద్యాసాగర్, శోభారాణి,బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ని భాషలు నేర్చుకున్న మాతృ భాష ప్రధానం...

### పద్మశ్రీ గరికిపాటి నరసింహారావు..



బోధన్, డిసెంబర్10 (విజన్ ఆంధ్ర) : ఎన్ని భాషలు నేర్చుకున్న మాతృ భాష ప్రధానమని పద్మశ్రీ గరికిపాటి నరసింహారావు అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని శ్రీ విజయసాయి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గరికిపాటి విచ్చేసి ప్రవచనం చేశారు. ఏబిసిడీలు కాదు..అఆఇఈ లు ముఖ్యమన్నారు. ఎన్ని భాషలు నేర్చుకున్నా, మాతృ భాషనే ముఖ్యమని, ఇది పిల్లలకు అలవర్చాలని తెలిపారు. సృష్టికి మూలం వ్మాయం.. వ్మాయం అంటే సరస్వతి అని అన్నారు. ఓంకారం సృష్టికి మూలం..శ్రీచక్రం సృష్టికి మూలమన్నారు. సరస్వతి మాతకి తెల్ల దుస్తులు వేయడానికి కారణం విద్యార్థులు అలా తెల్లదనంతో విద్యలో రాణించాలని అన్నారు. ధనం కోసం చదువు కాదు..చదువు కోసం ధనమనే ఆలోచన విధానం ఇలా ఉండాలని పేర్కొన్నారు. ఆంగ్లము స్కూల్లోనే ఇంట్లో తెలుగు మాత్రమే మాట్లాడాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు చెప్పాలన్నారు. ఇంగ్లీష్ నేర్చుకోవాలి కాని ఇంగ్లీష్ ఏ జీవితం కాదన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకి దేశ భక్తి..దైవ భక్తి నేర్పాలన్నారు. పిల్లలను దండించే అధికారం ఉపాధ్యాయుడు, గురువులకు మాత్రమే ఉందన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అబ్జర్వర్ శ్యామ్ ప్రసాద్, సీపీ సాయి చైతన్య లు గరికిపాటి ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ మెహన్, మేనేజర్ చక్రవర్తి, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లి తండ్రులు ఉన్నారు.

# క్రీడలు శరీరానికి మానసిక ఉల్లాసాని ఇస్తాయి

### - పాల్గొన్న పలు ఫార్మసీ కళాశాలలు

### - నర్సాపూర్ ఎస్. ఐ రంజిత్ కుమార్

విజన్ ఆంధ్ర నర్సాపూర్ టౌన్ న్యూస్: వైపర్ ఫార్మసీ కళాశాల వారు బుధవారం రోజున విష్ణు కప్ 2025 నర్సాపూర్ ఎస్. ఐ రంజిత్ కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమం 10 వ తేదీ నుండి 17 వ తేది వరకు వారం రోజులపాటు జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎస్ ఐ "ఏ.రంజిత్ కుమార్" మాట్లాడుతూ క్రీడలు శరీరానికి మానసిక ఉల్లాసాని ఇస్తాయని మరియు ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. అదే విధంగా యువత వీడియో గేమ్స్ కి బానిసలుగా మారకూడదన్నారు. అదేవిధంగా వైపర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ఆటలలో గెలుపు ఓటములు సహజమని ఆటని మనం ఎంత బాగా ఎంజాయ్ చేసామన్నదే ముఖ్యమని అందరూ క్రీడా స్ఫూర్తితో మెలగాలని ఆయన తెలిపారు అంతేగాక ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా



తిరిగి రానించేందుకు కృషి చేయాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులకు క్రికెట్ ,బ్యాట్మెంటన్, త్రో బాల్, కబడ్డీ వంటి తదితర పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు ఫార్మసి కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో వైపర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ రమేష్ మరియు బి.వి.ఆర్.ఐ.టి కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్ గారు మరియు విష్ణు పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి అడ్మిన్ డిపార్ట్మెంట్ బాపిరాజు, సురేష్ , వర్మ , కొండల్ రెడ్డి గార్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ సూర్యం మరియు రజిత గార్లు అధ్యాపక బృందం సాయి కృప కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

### -ఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బాదావత్ శంకర్ నాయక్..



కోదాడ, డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర): ఆదరించి గెలిపించండి అభి వృద్ధి చేస్తా అంటూ మున గాల మండలం సీతానగరం గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బాదావత్ శంకర్ నాయక్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. బుధవారం గ్రామంలో పలు వార్డు ల్లో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఓటర్లను శంకర్ కలుస్తూ ఆప్యాయతగా పలకరిస్తూ ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న సీతానగరం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని వారన్నారు కావున గ్రామ ప్రజలు ఆలోచించి ఒక్కసారి గ్రామ అభివృద్ధి కోసం. మార్పు కోసం, ప్రస్తుత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కత్తెర గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి తనను గెలిపించాలని అన్నారు. ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 8 వార్డుల అభ్యర్థులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్ అశోక్ కుమార్..!

మహాదేవపూర్ డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల్ బుధవారం రోజున అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ బొమ్మపూర్, సురారం, మహదేవ్‌పూర్ మరియు కాళేశ్వరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ అదనపు కలెక్టర్మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కార్యకలాపాలను వేగవంతం చేయాలని సంబంధిత కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలను ఆదేశించారు. రైతులు తీసుకువస్తున్న ధాన్యం తేమ శాతం రోజువారీగా నిర్ధారించి పర్యవేక్షణ చేయాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీలను తప్పనిసరిగా 24 గంటలలోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మాయిశ్చర్ అప్‌డేషన్ రిజిస్టర్ మరియు డైలీ ప్రొక్యూర్మెంట్ అప్‌డేషన్ రిజిస్టర్లను పరిశీలించి, రికార్డుల నిర్వహణలో ఖచ్చితత్వం, పారదర్శకత మరియు సమయానుకూల సంరక్షణకు సంబంధించి అవసరమైన సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, డిసిఓ వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పల్లె ప్రగతికి"ఓటే" ఊపిరి

(తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు జరగనున్న ఎన్నికల సందర్భంగా ఓటరు చైతన్యం కొరకు రాసిన కవిత)

ఓటు బుల్లెట్ కంటే బలమైంది
ఓటు మనతల రాతలు
మార్చే ఆయుధం
అవినీతి అక్రమార్కుల
రౌడీ మాఫియా
ధనస్వాముల నేర
చరితుల రాజకీయాలకు
ఓటుతో వేటు వేయాలి

ఓటరు తనతల రాతను
మార్చి రాసే విశ్వసనీయ
అభ్యర్థులకు ఓటు వేసి
సామాజిక ఆర్థిక సాంస్కృతిక
వికాసానికి మార్గదర్శిగా
నిలువాలి

అభివృద్ధిచేసే సత్తా ప్రగతి శీల
ప్రణాళికలతో ముందుకు వచ్చే
అభ్యర్థులకు ఓటరు మదిలో
చోటు ఇవ్వాలి

రాజకీయ అవినీతి
అక్రమాలకు ఓటుతో
వేయాలి వేటు.

ఎన్నికల్లో ఓటర్లే దేవుళ్ళు
ఖీరు బిర్యానీ కానుకలకు
లొంగక హామీలు అమలు
చేసి అభివృద్ధికి పాటుపడే
ఉత్తమ అభ్యర్థులకు
ఓటు వేసి ప్రజాస్వామ్య
రక్షకులుగా నిలువాలి

మాయ మాటలు టక్కు
టమార విద్యలతో నూతన
జిమ్మిక్కుల తో నీచెంతకు...
వచ్చే నాయకుల నయా
వంచనకు పొంగిపోకు
మందు విందు వినోదాలకు
లొంగి పోయి ఆదమరచి ఓటు
వేస్తే అవినీతి రాజ్యమేలుతుంది

అవినీతి అక్రమార్కులను
ఓటుతో నిగ్గ తీసిబుద్ధి చెప్పు
అధికారమే ఎజెండాగా
ఎన్నికల్లో గెలుపే
పరమావధిగాపోటీ చేసే
అభ్యర్థులను ఓటుతో
అడ్డుకోవాలి

గ్రామ ప్రగతికి
ఓటే వజ్రాయుధం
సామాన్యుని సాధికారిత
మహిళా యువజన
సాధికారిత సృష్టికి
ఓటే మూలం

అరాచక అక్రమాల దోపిడి
రాజకీయాల అంతం ఓటరు
పంతం కావాలి
ఓటు చైతన్య దీపిక కావాలి..
ఓటు పల్లె ప్రగతికినిజమైన
ఊపిరి...ఓటు పల్లె ప్రజల
జీవితములో వెలుగుకు
సాధనం
గ్రామ స్వరాజ్యానికి
ప్రాణవాయువు..

ఓటు కొరకు ఎందరినో
పరుగులు తీయిస్తావు.
ఎందరినో ఉరికించి
ఊరడిస్తావు...

నచ్చని అభ్యర్థులను ఓడించి
గద్దెని కరిపిస్తావు ప్రజా
జీవితం
నుండి బహిష్కరిస్తావు
ఓటరా నీకు నీవే ధీటు

ప్రపంచంలో ఏదీ రాదు
నీసాటి
ఏపార్టీ అయిన ఏపాటి
నాయకుడైన ఓటును
అర్థించాల్సిందే

ప్రజాస్వామ్య ప్రపంచాన్ని
నడిపించే నాయకులు
ఓటరుకు సలాం
చేయాల్సిందే
ఓటరు నాయకులకు
ఆకర్షణ పుంజం
ఓటే నాయకుల
గుండెల్లో దడ పుట్టిస్తుంది
ఓటరు తీర్చే మార్పుకు
నాంది ఓటు బుల్లెట్ కంటె
బలమైనది ఐదేళ్లకు ఒక సారే
కదా నీవు సార్వభౌముడివి

నీ ఓటు నోటుకు నాటుకు
లొంగొద్దు నీఓటు నీచేతిలో
పాశుపతాస్త్రం
మెరుగైన రాజకీయాల కొరకు
నీ ఓటే పునాది ..

పోలింగ్ రోజు ఓటు వేయి
ఐదేళ్ల ప్రగతికి బాటెయ్యి
గ్రామాభివృద్ధికిజి

ఓటే వేగు చుక్క

గెలుపు ఓటములు
ఓటరు చేతుల్లోనే ఉంది
మనీ మందు మత్తులో
పడి పోకు ఓటరు
ప్రజల తలరాతలు
మార్చి రాసే విధాత కావాలి
ప్రజాస్వామ్య విలువల
రక్షకుడిగా నిలచిపో

గ్రామ ఉన్నతి
ఉద్ధరణ నీ చేతిలోనే ఉంది..
ఓటరా నీచైతన్యంతో
కుళ్లు కుతంత్ర
రాజకీయాలకు చెల్లు చీటి
ఓటుతో అవినీతికి
వేయాలి వేటు

నేదునూరి కనకయ్య
( నేదునూరి కళ్యాణ్)
ఫ్రీలాన్స్ రైటర్
అధ్యక్షులు సామాజిక ఆర్థిక
అధ్యయన వేదిక %డ% తెలంగాణ
ఎకనామిక్ ఫోరం
తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం
కరీంనగర్
9440245771



# ఊరి కోసం.... సేవకురాలై

## సర్పంచ్ అభ్యర్థిగా గాయం తులసి
## ఉంగరం గుర్తుతో జన ప్రభంజనం సృష్టిస్తూ ప్రచారంలో ముందుకు

పెన్ పహాడ్, డిసెంబర్ 10 ( విజన్ ఆంధ్ర) ధర్మపురం గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకే ఓటు వేసి తనను ఆశీర్వదించి.. సర్పంచిగా గెలిపిస్తే ధర్మపురం గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి గాయం తులసి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ధర్మపురం గ్రామంలో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచార నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ%ొ% ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ధర్మపురం గ్రామస్తుల ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడం జరుగుతుందన్నారు.

గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు తాను అహర్నిశలు కష్టపడతానని, గ్రామంలో మిగిలిపోయిన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను, అర్హులైన వారికి పెన్షన్స్, ఇందిరమ్మ ఇళ్లను ఇప్పించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. గ్రామంలోని సమస్యలను తీర్చేందుకు అధికారులతో సమన్వయం చేసుకొని గ్రామాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడూరి లింగయ్య, చెనగాని



అంజయ్య, గాయం లింగయ్య, చేనగాని సతీష్, నెమ్మని వెంకన్న, గుండు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఆర్ ఎస్ అకాడమీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఐ ఐ టీ రామయ్య

కోదాడ, డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర): సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ ఐ ఐ టీ, మెడికల్ అకాడమీ రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య (ఐ ఐ టీ రామయ్య) బుధవారం హైదరాబాద్ లో ఆవిష్కరించారు. రామయ్య 100 వ పుట్టినరోజు వేడుకల సందర్భంగా అకాడమీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి ఆధ్వర్యంలో యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించి ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చుక్కా రామయ్య మాట్లాడుతూ కోదాడ వంటి ప్రాంతాలలో ఐ ఐ టీ స్థాయిలో విద్యార్థులకు ఉత్తమ బోధన అందిస్తున్నందుకు అకాడమీ యాజమాన్యాన్ని అభినందించారు. అకాడమీ భవిష్యత్తు లో కూడా మంచి ఫలితాలను సాధించాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలు అకాడమీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల్ రావు, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ( జీ వీ), వైస్ ప్రిన్సిపాల్ పీ ఎన్ ఆర్, పీ ఆర్ వో మల్లికార్జున్, ఇతర సిబ్బంది పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ అభ్యర్థి బాదావత్ విజయకుమారి ప్రచారం

వెంకటాపురం (నూగూరు ) డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర) ములుగు జిల్లా,వెంకటాపురం (నూగూరు) వెంకటాపురం మండలం లో మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది.మంగళవారం సాయంత్రం సర్పంచుఅభ్యర్థులకు వార్డ్ అభ్యర్థుకు గుర్తులు కేటాయించారు.వారి వార్డు లో గుర్తుల నమూనాలతో పోటాపోటీగా బుధవారం ప్రచారం ప్రారంభించారు.బిఆర్ ఎస్ అభ్యర్థి బాదావత్ విజయకుమారి,8 వ వార్డ్ అభ్యర్థి పూజారి ఉదయ్ కిరణ్ వారి వారి మద్దతు దారులతో తమకు ఓటేయాలని అభ్యర్థించారు .గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతామని హామీలు ఇస్తూ ముందుకు సాగుతున్నారు.

# ట్రెజరీ ద్వారా జీతాలు అందించాలి...

బోధన్, డిసెంబర్ 10(విజన్ ఆంధ్ర) : వైద్య విధాన పరిషత్ రద్దు చేసి, ఆ స్థానంలో డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ ఏర్పాటు చేసి, ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా సాలరీస్ (010) చెల్లించాలని ఏఐటియూసి అనుబంధ తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం బోధన్ పట్టణంలోని ఆసుపత్రి ఉద్యోగులు సామూహికంగా సంతకాలు సేకరించి, అధికారులకు అందజేశారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ 1986వ సంవత్సరంలో ఏర్పాటు చేసిన వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న ఉద్యోగులందరూ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని , ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించకపోవడం, వేతన సవరణ సంఘానికి వినతులు సైతం సమర్పించక లేకపోవడం, ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించకపోవడంతో ఈ రోజు వరకు జీతాలు పొందలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ.పి.లో వైద్య విధాన పరిషత్ రద్దు చేసి, ఆ స్థానంలో డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసస్ ఏర్పాటు చేసారని, మన రాష్ట్రంలో కూడా అలాగే చేయాలన్నారు. లేకుంటే ఆందోళన మరింత ఉధృతం చేస్తామన్నారు.

# గౌరవెల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా చేస్తా

## గౌరవెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పాండ్రాల దాము



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర డిసెంబర్ 10 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పాండ్రాల దాము పోటీచేస్తున్నారు. ఈ సందర్భంగా పాండ్రాల దాము మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గౌరవెల్లి గ్రామసర్పంచ్ బరిలో నిల్చున్నానని తెలిపారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం సైడ్ డ్రైనేజీ గత బిఆర్ఎస్ పాలలో అధ్వానంగా ఉన్నాయన్నారు. స్థానిక మంత్రి ఆశీస్సులతో గ్రామంలో మురికి కాలువలు సిసి రోడ్లు స్ట్రీట్ లైట్లు పూర్తిచేస్తానని అన్నారు. ముఖ్యంగా గౌరవెల్లి ప్రాజెక్టు పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అందులో స్థానిక గ్రామ వాసులకి యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తానన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు వివిధ పెన్షండ్లు, రేషన్ కార్డులు ఇప్పిస్తానన్నారు. కొత్త కాలనీలైన వాటికి గ్రామపంచాయతీల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు బత్తులగడ్డ రోడ్డు,హాస్పిటల్ కొరకు కృషి చేస్తానన్నారు. అందరి సహకారముతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. యువకుడినైనా నేను మంత్రి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు కొనసాగిస్తానని గౌరవెల్లి సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు.

# ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది..

## మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు ఎన్నికలకు పటిష్టమైన బంధువస్తు ఏర్పాటు చేయడం జరిగింది.



రాయపోల్ ,డిసెంబర్ 10 (విజన్ ఆంధ్ర) పోటీ చేస్తున్న అభ్యర్థులు తప్పకుండా ఎన్నికల ప్రవర్తన నియమాలు పాటించాలి ప్రశాంతమైన ఎన్నికల నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలి

రాయపోల్, దౌల్తాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ఎస్ యం. విజయ్ కుమార్ ఐపీఎస్ గారు మొదటి విడత పోలింగ్ సందర్భంగా బందోబస్తు నిర్వహించే పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బంధువస్తు గురించి దిశా నిర్దేశం చేశారు..

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ రేపటి ఎన్నికల నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించి, అధికారులు సిబ్బంది పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 163 సెక్షన్ %దీచీూా% అమల్లో ఉంటుందని, 100 నుండి 200 మీటర్ల పరిధిలో ప్రత్యేక నిబంధనలు ఉండటంతో ప్రజలు అనవసరంగా గుమిగూడకూడదని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల లోపల సెల్ఫోన్లు, వాటర్ బాటిల్లు, ఇంకు బాటిల్లు, ఆయుధాలు, పెన్నులు వంటి వస్తువులకు అనుమతి ఉండదని స్పష్టంచేశారు. క్యూ లైన్ పద్ధతిని పాటించి పోలీసులకు సహకరించాలని ఓటర్లను కోరారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని, ఓటర్లు తప్పనిసరిగా తమ ఐడి కార్డులు తీసుకురావాలని సూచించారు.

సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ప్రచారం ముగిసిన నేపథ్యంలో బయట వ్యక్తులు గ్రామాల్లో ఉండకూడదని తెలిపారు. ఏవైనా అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. గొడవలు, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్నికల తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని అన్నారు. ప్రజల్లో భరోసా కల్పిస్తు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తికావడానికి పోలీసులు కఠినంగా విధులను నిర్వర్తిస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, గజ్వేల్ ఏసిపి నరసింహులు, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, తొగుట సిఐ లతీఫ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు..

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి..

## జిల్లా కలెక్టర్ హైమావతి



రాయపోల్, డిసెంబర్ 10(విజన్ ఆంధ్ర) గ్రామపంచాయతీ ఎన్నికలు మొదటి విడత పోలింగ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి మంగళవారం పరిశీలించారు. మండల కేంద్రం రాయపోల్ జీవిఆర్ గార్డెన్, దౌల్తాబాద్ మండలం మోడల్ స్కూల్లలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లలో పోలింగ్ మెటీరియల్ పంపిణీని ఆమె సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఓ, ఓపీఓలు అందజేసిన మెటీరియల్‌ను పూర్తిగా చెక్ చేసుకోవాలని, బ్యాలెట్ పేపర్లను లెక్కపెట్టుకోవాలని సూచించారు. స్టేషన్లకు చేరుకున్న వెంటనే ఫర్నిచర్, బ్యాలెట్ బాక్స్ తదితర వ్యవస్థలను సిద్ధం చేయాలని,గురువారం ఉదయం 6 గంటలకు మాక్‌పోల్ పూర్తి చేసి 7 గంటలకు ఓటింగ్ ప్రారంభించాలని ఆదేశించారు.

ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం తెలియజేయాలని చెప్పారు. మధ్యాహ్నం 1 గంటల వరకూ ఓటర్లు ఉంటే వారందరికి ఓటు వేయనివ్వాలని, అనంతరం బ్యాలెట్ బాక్సులపై సీల్ వేసి మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభించాలని తెలిపారు. కౌంటింగ్ సెంటర్లలో మొబైల్‌లకు అనుమతి లేదని, పూర్తిస్థాయి పారదర్శకతతో కౌంటింగ్ జరిపి పై అధికారుల అనుమతితోనే ఫలితాలు ప్రకటించాలన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత - అదనపు న్యాయమూర్తి బి. అపర్ణా దేవి



సంగెం డిసెంబర్ 10 విజన్ ఆంధ్ర :"అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్, హనుమకొండ హ్యూమన్ రైట్స్ అడ్వకేసి అడ్వైసరీ సంయుక్తంగా న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో బుధవారం మానవ హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు జ్యోతి ప్రజ్వలన చేసి, మాట్లాడుతూ హక్కుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మానవాళికి సమానత్వం, స్వేచ్ఛ, గౌరవం అనే విలువలను బలపరచిన రోజు. ఈ రోజును ప్రతి సంవత్సరం మనం గుర్తు చేసుకోవడం యొక్క ప్రధాన ఉద్దేశ్యం సమాజంలోని ప్రతి మనిషికి హక్కులు, స్వేచ్ఛలు, న్యాయం చేరేలా కృషి చేయడం అని తెలిపారు. మానవ హక్కులు అంటే మతం, కులం, వర్ణం, లింగం, ఆర్థిక స్థితి ఎలా ఉన్నా

– ప్రతి మనిషి పుట్టుకతోనే పొందే హక్కులు.

జీవన హక్కు, విద్య హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ, భావప్రకటన స్వేచ్ఛ, సమానత్వం ఇవన్నీ మానవ హక్కుల పునాది సూత్రాలు అని తెలిపారు. న్యాయవ్యవస్థ పాత్ర న్యాయమూర్తులుగా, న్యాయవాదులుగా, న్యాయవ్యవస్థలో పనిచేసే ప్రతి ఒక్కరూ మానవ హక్కుల పరిరక్షకులు అని తెలిపారు. "న్యాయం ప్రతి ఒక్కరికీ సమానంగా అందాలి అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ట్రిబ్యునల్ కోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ మన రాజ్యాంగంలో పొందుపరచిన విధంగా న్యాయం అందించే ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా, అందరికీ అందుబాటులో ఉండేలా పనిచేయడం మన బాధ్యత అని తెలిపారు. వరంగల్ జిల్లా మూడవ అదనపు న్యాయమూర్తి క్షమాదేశ్ పాండే మాట్లాడుతూ స్త్రీలపైన, బాలలపైన హింస దళితులు, వెనుకబడిన వర్గాల మీద వివక్ష, సైబర్ నేరాలు, ట్రాఫికింగ్, వృద్ధుల, కార్మికుల, వికలాంగుల హక్కుల నిర్లక్ష్యం ఇవన్నీ మనం న్యాయపరంగా, సామాజికంగా, నైతికంగా ఎదుర్కోవాల్సిన సవాళ్ళు. మన అందరి బాధ్యత మానవ హక్కులను కేవలం చట్టపుస్తకాల్లో కాకుండా ప్రతిదిన జీవితంలో ఆచరణలో పెట్టాలి అని తెలిపారు. న్యాయవ్యవస్థ, పోలీస్ వ్యవస్థ, ప్రభుత్వం, ప్రజలందరూ కలిసినప్పుడే మానవ హక్కులు రక్షించబడతాయి అని తెలిపారు. పేదరికం కారణంగా విద్య, వైద్యం అందక నిరక్షరాస్యత తమ బాల్యాన్ని బాలకార్మికులుగా మార్చుకోరాదని న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించి వారు అక్షరాస్యులుగా, వివిధ చట్టాలపై అవగాహన పెంచుకోవచ్చునని తెలియజేశారు. మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు కోర్టులే కాకుండా మానవ హక్కుల కమిషన్ లు కూడా కృషి చేస్తున్నాయని తెలియజేశారు. ఎటువంటి న్యాయ సలహాల కైనను న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించి, న్యాయపరంగా లబ్ధి పొందాలని తెలియజేశారు.మానవ హక్కుల పరిరక్షణకు అంకిత భావంతో పనిచేస్తేనే న్యాయం నిజమైన అర్థాన్ని పొందుతుంది అని వరంగల్ హనుమకొండ జిల్లాల కార్యదర్శులు ఏ.ప్రదీప్ జి.రామలింగం తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్,హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, బార్ కౌన్సిల్ మెంబర్ భైరపాక.జయాకర్, వరంగల్ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలస.సుధీర్, హ్యూమన్ రైట్స్ అడ్వకేసి అడ్వైజరి సత్య, కొంగర అనీల్ కుమార్, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు. వరంగల్ జిల్లా బార్ ప్రెసిడెంట్ సుధీర్ మాట్లాడుతూ "మానవ హక్కుల విలువలను మనం కాపాడుదాం, సమాజాన్ని మరింత న్యాయసమ్మతంగా, సమానత్వంతో నిండినదిగా తీర్చిదిద్దుదాం అని తెలిపారు. పాల్గొన్నారు.